


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704


శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 315 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 21 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
## కోరలు చాస్తున్న పేదరికం

పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం




గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం




### తెలంగాణలో క్యూఆర్ కోడ్‌తో
## కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు..
### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

- వారం రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠ భద్రతా ఫీచర్లతో కొత్త కార్డుల రూపకల్పన
- ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ
- రేషన్ సరుకులకు జులై 31 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి

### ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు..
# రెండూ దేశానికి మేలు చేయాలి
## తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్ యువతపై ప్రశంసలు

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని
- దేశ యువత ఆకాంక్షలు, సామర్థ్యం అంతరిక్షంలానే అనంతమైనవని కొనియాడిన మోదీ
- భారత్ సాధిస్తున్న విజయాలు యాదృచ్ఛికం కాదని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని వెల్లడి
- రాజస్థాన్ ఆయిల్ రిఫైనరీ, సెమీకండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలు వంటి విజయాల ప్రస్తావన



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. ఈ వర్షాకాలం, అలాగే పార్లమెంట్ సమావేశాలు రెండూ దేశానికి ఫలప్రదంగా ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ యువత సాధిస్తున్న మిగతా 2 లో



## క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం దరఖాస్తులు..

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి ప్రభుత్వం శ్రీకారం
- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరిలో లక్ష ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది
- . క్యూర్ పరిధిలో తొలి విడతలో 26 నియోజకవర్గాల్లో.. ఒక్కో నియోజకవర్గానికి దాదాపు 500 ఇళ్ల చొప్పున ఇళ్ల నిర్మాణం
- ఉచితంగా స్థలం, రూ.5లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వనుంది

## డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!

భారత్‌లో తొలి డెంగీ వ్యాక్సిన్‌కు ఆమోదం



- నాలుగు రకాల డెంగీ వైరస్‌ల నుంచి రక్షణ
- మూడు నెలల వ్యవధిలో రెండు డోసులు
- ప్రయోగాల్లో ఆస్పత్రి చేరికలను 84 శాతం తగ్గించిన వైనం
- దేశీయ తయారీతో ధర తగ్గే అవకాశం

## ఇరాన్ సైనిక స్థావరాలే టార్గెట్.. 'హర్మూజ్'లో సెంటకామ్ విధ్వంసం!

ఇరాన్‌పై వరుసగా తొమ్మిదో రోజు రాత్రి కూడా అమెరికా వైమానిక దాడులు



- వాణిజ్య నౌకలపై దాడులను అరికట్టడమే సెంట్‌కామ్ లక్ష్యం
- తీరప్రాంత నిఘా నేత్రాలు, వైమానిక రక్షణ వ్యవస్థలు, డ్రోన్ నిల్వ కేంద్రాలే లక్ష్యంగా దాడులు
- జోర్డాన్‌లోని అమెరికా సైనికులపై ఇరాన్ దాడికి ప్రతీకారం
- పశ్చిమాసియాలో 50,000 మందికి పైగా అమెరికా సైనికులు సర్వసన్నద్ధం

# తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు..
## నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

- రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలతో సేవలు అందించనున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు ఉచిత, సురక్షిత రవాణా
- జీపీఎస్, ఏసీ, సీట్ బెల్టుల వంటి ఆధునిక సౌకర్యాలతో వాహనాల రూపకల్పన
- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం చేకూరనున్న అంచనా




అమరావతి: రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సిద్ధం చేసిన 500 నూతన వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను సీఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా తల్లీబిడ్డల అవసరాలకు మిగతా 2 లో

### ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను
# ప్రశంసించిన ప్రధాని మోదీ
## స్కైరూట్ విజయం వేళ.. రాహుల్ వయసుపై ప్రధాని మోదీ చురకలు

- రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు
- స్కైరూట్ బృందం సగటు వయసు 28 అని వెల్లడి
- తాను మాట్లాడుతోంది 56 ఏళ్ల యువకుడి గురించి కాదన్న ప్రధాని



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు మిగతా 2 లో



## తెలంగాణలో ఎక్కువగా ఎల్‌నినో ప్రభావం
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- వరి వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని.. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీళ్లు లేవని.. వర్షాలూ తక్కువే
- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

### విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...
# ఉభయసభలు నేటికి వాయిదా
### తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా

- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు
- ఆగస్టు 13 వరకు 19 రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణంపై తక్షణమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, తొలిరోజే ఉభయ సభలు రోజంతటికీ వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మిగతా 2 లో



## పదో తరగతి ఫెయిల్.. గ్రేస్ మార్కులతో పాసయ్యా
### మంత్రి నారాయణ

- చదువుతో పేదరికాన్ని జయించవచ్చన్న మంత్రి నారాయణ
- పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో పైకొచ్చానని వెల్లడి
- నెల్లూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రదానం
- విద్యావ్యవస్థలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ప్రశంస
- అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపు



## 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద
### రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

- దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం
- మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం
- ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి
- నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ

మంగళగిరి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని

## చిలకలడోన గ్రామంలో రోడ్డు పై బైటాయించిన ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలు.. . ప్రాణాలు తీస్తున్న ఎన్‌హెచ్ హైవే -67పై వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనీ డిమాండ్...



మంత్రాలయం, శివసూర్య, జూలై 19: మంత్రాలయం టు ఎమ్మిగనూరు మార్గంలోని చిలకలడోన గ్రామంలో ఎన్‌హెచ్ హైవే -67 జాతీయ రహదారిపై వరుస రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు.గ్రామస్తుల కథనం ప్రకారం,ఈ జాతీయ రహదారిపై ఇప్పటివరకు జరిగిన ప్రమాదాల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, అయినప్పటికీ జాతీయ రహదారి అధికారులు ఎలాంటి శాశ్వత భద్రతా చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. రోజురోజుకూ వాహనాల వేగం పెరుగుతుండటంతో చిన్నారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రహదారి దాటేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని , తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.ఈ సమస్యలను గమనించిన ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకుడు గుండు పోగుల నేపాల్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రత్నం లివిలేకర్ రంగన్నలి కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేసి, చిలకలడోన గ్రామంలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆందోళన నేపథ్యంలో స్థానిక సీఐ శ్రీ దస్తగిరి బాబు,ఎస్సై మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చలు జరిపారు. ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని ఇకపై సహించేది లేదు. ఎన్‌హెచ్-67పై వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. తాగునీటి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలి. లేకపోతే గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి దిగుతాం. జరిగే ప్రతి ప్రమాదానికి, ప్రతి ప్రాణనష్టానికి సంబంధిత అధికారులు, జాతీయ రహదారి శాఖే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజి అనుమప్ప రఘు గుంటప్ప పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది



## ఘనంగా మహోన్నతుడు, భక్తాగ్రేసరుడు శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట..!

ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల కోలాట,నృత్య ప్రదర్శన

ఆనందోత్సవంలో కురువ,కురుబ సోదరులు

హాజరైన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఈబిజీ గోవింద్ గౌడ్, కురువ శశికళ

సమస్త జనభక్తులకు అన్నదాన కార్యక్రమం..!



హొళగుంద శివసూర్య న్యూస్ : జులై 19 :స్థానిక హోలగుందలో కురువ, కురుబ సంఘం పెద్దల ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు,యువతులు కలశములతో గ్రామ పురవీధుల గుండా డప్పు,భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహించారు. కనకదాసు విగ్రహానికి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.



దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు, రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కురువ శశికళ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరయ్యారు. వీరికి కురువ,కురుబ సంఘం పెద్దలు బాణాసంచాలు కాల్చి డప్పు వాయిద్యాలతో గురవయ్యల విన్యాసాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ... కురువ సోదరులకు శ్రీ భక్త కనకదాసు అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్త కనకదాస్ గారు గొప్ప భక్తుడు, కవి, తత్వవేత్త మరియు సామాజిక సంస్కర్త అని కొనియాడారు. సమానత్వం, మానవతా విలువలు, భక్తి మార్గాన్ని తన కీర్తనలు, సందేశాల ద్వారా ప్రజల్లో చాటిచెప్పారని తెలిపారు. ఆయన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సమాజంలో ఐక్యతను పెంపొందించే మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు.అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్త కనకదాసుగారికి ఘనంగా నివాళులర్పించారు కుల మతాలకతీతంగా స్వామివారి విగ్రహావిష్కరణకు తరలివచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 22వ తేదీన కర్నూలు జిల్లా స్థాయి యోగాసన క్రీడా పోటీలు

YOGASANA SPORTS ASSOCIATION KURNOOL DISTRICT

కర్నూలు,స్పోర్ట్స్,శివసూర్య, జూలై 20:ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చే గుర్తించబడిన యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారముతో కర్నూలు జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 22వ తేదీ కర్నూల్ నగరం లోని అవుట్ డోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా యోగాసన అధ్యక్షులు వా. ఎ. శివ రాజ్ తెలిపారు. ఈ పోటీలు ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్టిక్ యోగాసన సింగిల్, ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్, రిథమిక్ యోగాసన పెయిర్, ఆర్టిస్టిక్ గ్రూపులలో పలు వయో విభాగాల్లో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. వయో విభాగాలు సబ్ జూనియర్స్ 10--14 సంవత్సరాలు, జూనియర్స్ 14--18 సంవత్సరాలు, సీనియర్స్ 18--28 సంవత్సరాలు, సీనియర్ ఎ: 28--35 సంవత్సరాలు, సీనియర్ బీ: 35--45 సంవత్సరాలు, సీనియర్ జ: 45--55 సంవత్సరాల వారికి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఆసక్తి గల క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తో ప్రవేశ రుసుము 50/- చెల్లించి హాజరుకావలన్నారు. పూర్తి వివరాలకు కర్నూలు జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి పెద్దయ్య ని 8501942246 సంప్రదించాలని కోరారు

## కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

శాసనసభ్యులు మామిడి గోవిందరావు

"షైనింగ్ స్టార్స్" కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు కొత్త దిశ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.20,000/- నగదు బహుమతి

"షైనింగ్ స్టార్స్" కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవడమే ప్రభుత్వ సంకల్పం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు




మెళియాపుట్టి, శివ సూర్య జూలై 20 : పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఆనందమయ కన్వెన్షన్ హాల్లో ప్రభుత్వ పాఠశాలలను విద్యా ప్రమాణాల్లో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేపడుతున్న "షైనింగ్ స్టార్స్" కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...., ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ విద్య, కృత్రిమ మేధస్సు , ఆధారిత బోధన వంటి అంశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "షైనింగ్ స్టార్స్" కార్యక్రమం ద్వారా ఒక్కో ప్రతిభావంత విద్యార్థికి రూ.20,000/- వేల నగదు బహుమతి అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రోత్సాహకం విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసి, పోటీ ప్రపంచంలో రాణించేలా అవసరమైన వసతులు, ప్రోత్సాహకాలు, విద్యా సామగ్రిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచి, నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి చేరవేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ,శ్రీకాకుళం జిల్లా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.



## ఎరుసు ట్రస్ట్ ద్వారా "బండార్లమ్మ తల్లి" గుడి పై రేకుల షెడ్డు



మెళియాపుట్టి , శివ సూర్య 20 : మెళియాపుట్టి మండల కేంద్రంలో బండార్లమ్మ తల్లి గుడి పై రేకుల షెడ్డు ను నిర్మించారు. వివరాలకు వెళ్తే గత కొన్ని సంవత్సరాలగా బండారులమ్మ తల్లి గుడి పై నీడ లేక వర్షానికి ఇబ్బందిగా ఉండేది. ఈనెల 27వ తేదీ న 23వ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా అమ్మాయమ్మ అప్పారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎరుసు శ్రీనివాస్ రెడ్డి పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదర్శంగా 25 వేల రూపాయలు తన సొంత నిధులతో రేకుల షెడ్డు ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ముందంజలో ఉంటామని ప్రజలు సహకరిస్తే ట్రస్ట్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండార్లమ్మ తల్లి పెద్దలు నర్సింగ్ పాత్రో, దుక్క ఈశ్వరరావు, సుశాంత్ పాత్రో, ప్రసాద్, గ్రామ పెద్ద రైతు, దుక్క తమ్మాయినాయుడు , కొత్త శ్రీనివాసరెడ్డి,బోర ఏకాంబరం, దల్లి జగ్గారావు, బరోడా రమేష్, పెద్దింటి సంతు, తులసి, చిన్నారావు తదుపరి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## వి బి జి -- రాంజీ లివేతన దారులతో పిచ్చుక మొక్కలు తొలగింపు



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 20: ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు సోమవారం మెళియాపుట్టి మండల హెడ్ క్వార్టర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచేందుకు వి బి జి రాంజీ వేతన దారులతో పాఠశాల ఆవరణలో పెరిగిన కలుపు మొక్కలను తొలగించి, చెత్తను శుభ్రం చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు చేపట్టడం జరిగింది. కలుపు మొక్కలు తొలగింపు వలన విద్యార్థులకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతే సమాజ అభివృద్ధికి పునాది అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బసవ పరమేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు శ్రీరామ్ చాణిక్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గ్రామాలలో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

డి ఎల్ పి ఓ-ఐ వి రమణ



మెళియాపుట్టి, శివ సూర్య జులై 20: సోమవారం మెళియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ వి రమణ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇంటి పన్ను వసూలు , ఇతర సర్వేలతో పాటు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని, పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం 2026---27 సంవత్సరం 100 శాతం ఇంటి పన్ను వసూలు చేసిన సవర కొలిగాం గ్రామపంచాయతీ కార్యదర్శి పినకాన మోహనరావుకి సన్మానం చేశారు. ఆయనతో పాటు ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్, ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థి విజయం -- పాఠశాల ప్రతిష్ఠకు చిరస్మరణీయ మైలురాయి




| | | TH | TH | TH | PR./IA | TOTAL | |
|---|---|---|---|---|---|---|---|
| 184 | ENGLISH LNG & LIT. | 079 | - | 079 | 020 | 099 | A1 |
| 007 | TELUGU | 080 | - | 080 | 020 | 100 | A1 |
| 041 | MATHEMATICS STANDARD | 069 | 080 | 080 | 020 | 100 | A1 |
| 086 | SCIENCE | 078 | 077 | 078 | 020 | 098 | A1 |
| 087 | SOCIAL SCIENCE | 078 | 075 | 078 | 020 | 098 | A1 |

కర్నూలు, శివసూర్య,జూలై 20:సీబీఎస్ఈ పదో తరగతి బోర్డు పరీక్షల్లో 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి అసామాన్య ప్రతిభను చాటిన మా విద్యార్థి పి. మధు జస్వంత్ కు మా హృదయపూర్వక అభినందనలు.ఈ అపూర్వ విజయం కేవలం ఒక విద్యార్థి సాధించిన మార్కులు మాత్రమే కాదు; అది క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం, నిరంతర సాధన, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, మరియు పాఠశాల యాజమాన్యం అందించిన ఉత్తమ విద్యా వాతావరణానికి ప్రతీక. "ఒక విద్యార్థి విజయం వెనుక ఒక కుటుంబం కల, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల యాజమాన్యపు దూరదృష్టి, విద్యాసంస్థ యొక్క విలువలు దాగి ఉంటాయి." అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అపూర్వ విజయం! "495/500 అనేది కేవలం ఒక స్కోరు కాదు... అది కలలను కార్యరూపంలోకి మార్చిన సంకల్పానికి, శ్రమకు, పరిపూర్ణతకు నిలువెత్తు సాక్ష్యం."ఈ ఘన విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుత విజయాలతో మరెన్నో చరిత్రాత్మక మైలురాళ్లు నెలకొల్పాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము.ఇట్లుపాఠశాల యాజమాన్యం

## జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి నారాయణ.

త్వరలోనే కొత్త అక్రిడిటేషన్ విధానం

నగదు రహిత వైద్యం, ఇళ్ల స్థలాలపై కీలక ప్రకటన

ఏపీఎంఫ్ జిల్లా మహాసభలో పాల్గొన్న మంత్రి నారాయణ



నెల్లూరు, శివసూర్య, జూలై 20:నెల్లూరులో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) జిల్లా మహాసభల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మంత్రికి ఫౌండర్ దిల్లిబాబురెడ్డి, సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా సమాజానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు.గతంలో ఉన్న అక్రిడిటేషన్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ వివక్ష లేకుండా కొత్త అక్రిడిటేషన్ విధానాన్ని తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. అలాగే జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ స్కీమ్ కింద నిరంతరాయ నగదు రహిత వైద్యం, అర్హులైన వారికి ఇళ్లు లేదా ఇంటి స్థలాల కేటాయింపును ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. నిజాయితీ, సామాజిక బాధ్యతతో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వం-మీడియా కలిసి పనిచేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,కమిషనర్ నందన్,జర్నలిస్ట్ యూనియన్ నేతలు నరసింహులు,మల్లికార్జున్ ,వెంకట్ నారాయణ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శివ నారాయణ బాలయోగి ఆశ్రమంలో శ్రీమద్భాగవత సప్తాహ మహాయజ్ఞం




గద్వాల, శివసూర్య జూలై 20 :జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా నారాయణపురం గ్రామంలోని శ్రీ శ్రీ శివనారాయణ బాలయోగి స్వామి ఆశ్రమంలో ఈ నెల 23వ తేదీ (గురువారం) నుంచి వచ్చే బుధవారం వరకు శ్రీమద్భాగవత సప్తాహ మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ప్రతిరోజూ శ్రీమద్భాగవత పారాయణం, ప్రవచనాలు, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని శ్రీహరి అనుగ్రహాన్ని పొందాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భక్తాదులు, అర్చక సంఘం ప్రతినిధులు, వికాస తరంగిణి సభ్యులు, త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు, సనాతన ధర్మాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే ఇటువంటి భాగవత సప్తాహ మహాయజ్ఞాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ధర్మ పరిరక్షణకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## మానపాడులో నూతన ప్రఖండ కమిటీ ఏర్పాటు ధర్మరక్షక్ నరసింహులు



గద్వాల, శివసూర్య జూలై 20 జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకామానపాడు మండలంలో నూతన ప్రఖండ కమిటీని ఏర్పాటు చేసినట్లు ధర్మరక్షక్ నరసింహులు తెలిపారు. హిందూ సమాజ సేవ, ధర్మ పరిరక్షణ, సామాజిక ఐక్యత లక్ష్యంగా ఈ కమిటీ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సేవకులు మదన్‌మోహన్, రాఘవయ్య, కురుమన్న, జయన్న, రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే నాలుగు గ్రామాల కమిటీ సభ్యులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధర్మరక్షక్ నరసింహులు మాట్లాడుతూ, సమాజ హితం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, గ్రామ స్థాయిలో ధార్మిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన ప్రఖండ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## మన గుడి కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన చక్రవర్తి చార్యులు



జోగులాంబ, శివసూర్య గద్వాల, శివసూర్ జూలై 20 : జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం దీన్నె గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. చక్రవర్తి చార్యులు సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. సనాతన ధర్మం యొక్క గొప్పతనం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ధర్మాన్ని కాపాడుకోవాలంటే ఆలయాలు, అర్చకులు, గోసంరక్షణ, పంచ పరివర్తన వంటి అంశాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత సనాతన ధర్మ విలువలను తెలుసుకొని వాటిని ఆచరించాలన్నారు. ఆలయాలు కేవలం పూజలు చేసే ప్రదేశాలు మాత్రమే కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు మరియు సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న పలువురు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.

## ధూప దీప నైవేద్య అర్చకులకు జీవనానికి సరిపడా వేతనాలు అందించాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



పాలమూరు, శివసూర్య, జూలై 20 : తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల్లో ధూప దీప నైవేద్య పథకం కింద సేవలందిస్తున్న అర్చకులకు ప్రభుత్వం అందిస్తున్న పారితోషికం ప్రస్తుత జీవన వ్యయానికి ఏమాత్రం సరిపోవడం లేదని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు అన్నారు. అర్చకులు ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొన్నందున ప్రభుత్వం వారి సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి తక్షణమే వేతనాలను పెంచాలని ఆయన కోరారు.ప్రస్తుతం ధూప దీప నైవేద్య పథకం కింద కొందరు అర్చకులకు రూ.4,000, మరికొందరికి రూ.6,000 మాత్రమే పారితోషికం అందుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. నేటి పెరుగుతున్న ధరలు, కుటుంబ పోషణ, విద్య, వైద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ప్రతి అర్చకునికి కనీసం నెలకు రూ.25,000 గౌరవ వేతనం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్చకులు కేవలం నిత్య పూజలు, ధూప దీప నైవేద్య సేవలకే పరిమితం కాకుండా, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు హోమాలు, యాగాలు, సప్తాహాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని లోకకళ్యాణార్థం వరుణయాగాలు వంటి ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.దేవాలయ వ్యవస్థను, సనాతన ధర్మ పరిరక్షణను బలోపేతం చేస్తున్న అర్చకుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గౌరవప్రదమైన వేతనాలతో పాటు సంక్షేమ పథకాలను మరింత విస్తరించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## మెగా ప్రిన్స్, మెగా హీరో వరుణ్ తేజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సీనియర్ ముఖ్య నాయకులు వి.హెచ్.రాయుడు!!



కళ్యాణదుర్గం గోవిందు జులై 20మెగా ప్రిన్స్, మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన "కొరియన్ కనకరాజు" నూతన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సాంగ్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా.మెగా ప్రిన్స్, మెగా హీరో "వరుణ్ తేజ్" అనంతపురం విచ్చేసిన నేపథ్యంలో ఘన స్వాగతం పలికిన అనంతరం హోటల్ మాసినేని గ్రాండ్ లో కళ్యాణదుర్గం జనసేన సీనియర్ ముఖ్య నాయకులు వి.హెచ్.రాయుడు, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వరుణ్ తేజ్ చాలా ఆప్యాయతతో పలకరించి మాట్లాడడం చాలా సంతోషంగా అనిపించింది. ఈ సందర్భంగా ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కాలేజీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం -- ఇద్దరికి స్వల్ప గాయాలు

కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 20కళ్యాణదుర్గం నుంచి అనంతపురానికి విద్యార్థులను తీసుకెళ్తున్న పివికెకె కళాశాల బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం బస్సును ఢీకొట్టింది.సమాచారం ప్రకారం, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో బస్సులో ఉన్న విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు.ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.



## మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల తొలి రోజు నిరసన

కళ్యాణదుర్గం--రాయదుర్గం డివిజన్ సిబ్బంది ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీ



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 20 మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల (ఎంపిఈఓ) సమస్యల పరిష్కారం కోసం కళ్యాణదుర్గం ఏడీఏ కార్యాలయం ఎదుట సోమవారం తొలి రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం డివిజన్లకు చెందిన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు వినిపించేలా నినాదాలు చేశారు.ఉద్యోగులు 12 ఏళ్లుగా ఒకే వేతనంతో పనిచేస్తున్నామని, ప్రస్తుతం అందుతున్న రూ.35 వేల వేతనాన్ని తగ్గించకుండా పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అనంతరం నిరసన ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను వినతిపత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే మంగళవారం నుంచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, రెండు డివిజన్ల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నరసింహారాజు,మోహన్,నరేష్, తిరుపతి, గంగాభవాని, హిమబిందు, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం మురికి నీరు క్లీన్ చేపిస్తున్న సెక్రటరీ





ఏలూరు జిల్లా,కామవరపుకోట ,జులై 20 )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం మురికినీరుతో నిండిపోయిన డ్రైనేజీలను ఈరోజు సెక్రటరీ నాగరాజు డ్రైనేజీ పూడికలు తీయించడం జరుగుతుంది డ్రైనేజీలలో మురుకు నీరు నిలువ ఉండటం వల్ల దోమలు ఏర్పడటం మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రావడం జరుగుతుంది ముందస్తు జాగ్రత్తగా వర్షాలు పడకముందే ఈరోజు డ్రైనేజీ పూడికలు తడికలపూడి గ్రామంలో ఎస్సీ కాలనీ ఏరియాలో పరిశుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొని డ్రైనేజీ పూడికలు తీశారు.

## పాతూరు ప్రసన్న ఇళ్లకు అగ్ని ప్రమాదం జరిగింది .



ఏలూరు జిల్లా ,కామవరపుకోట ,జులై 20 ఎంపీపీ విజయలక్ష్మి ఆర్థికసాయం అందజేత పాతూరు : ప్రసన్న ఇళ్లు అగ్నికి దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అశోక్ అందించిన రు. 5000 వేల ఆర్థికసాయాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తల ద్వారా అందజేశారు. సోమవారం ఉదయం పాతూరులోని ప్రసన్న ఇంటికి వెళ్లిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రసన్నకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మిడతా రమేష్ మాజీ ఉప సర్పంచ్ మేదూరి రంగబాబు మాజీ వార్డు మెంబర్లు యర్రా ఆదినారాయణ ఘంటా భాస్కరరావు డాక్టర్ తమ్మిశెట్టి లక్ష్మయ్య యువనేత ఆరుమళ్ల ధర్మ చుక్కల్ల కొండ- తుమ్మలపల్లి శ్రీను గారు - ఆకుల అప్పారావు - మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు చింతనబోయిన సుబ్రహ్మణ్యం యాదవ్ తాడిచర్ల మోహన్ వేటా దుర్గారావు కాళాబత్తుల ప్రశాంత్ అడవికొట్టు దుర్గారావు - సహదేవుడు పాల్గొన్నారు. చింతనబోయిన సుబ్రహ్మణ్యం యాదవ్ ఓ బియ్యం కట్ట ప్రసన్న కి అందించారు .

# జీవో 396 రద్దు చేయాలి.. లేదంటే పోరాటం ఉధృతం


# కళ్యాణదుర్గంలో డాక్యుమెంట్ రైటర్స్ పెన్‌డౌన్..

### సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన



కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 20రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం రెవెన్యూ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు భారీ నిరసన చేపట్టారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 31వ తేదీ వరకు నిరవధిక 'పెన్‌డౌన్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలతో సందడి నెలకొంది.ఈ సందర్భంగా సీనియర్ డాక్యుమెంట్ రైటర్ బోయ శ్రీనివాసులు, వడ్డే ఆనంద్ రాజు, నాగభూషణ ,రమేష్ ,కరుణాకర్ , గౌని మంజునాథరెడ్డి,రామమూర్తి, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, 1872 నుంచి కొనసాగుతున్న దస్తావేజు లేఖరుల వ్యవస్థను నిర్వీర్యం చేసేలా జీవో 396 ఉందని మండిపడ్డారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది డాక్యుమెంట్ రైటర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ వ్యవస్థలో గోప్యత, పారదర్శకత దెబ్బతినే అవకాశం ఉందని, ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. దస్తావేజు లేఖరుల హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం జీవోను వెంటనే ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తక్షణమే జోక్యం చేసుకుని జీవో నెం.396ను రద్దు చేసి దస్తావేజు లేఖరుల జీవనోపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ పాల్గొన్నారు.

## ప్రసన్న కుటుంబానికి తడికలపూడి మానవత శాఖ సాయం



ఏలూరు జిల్లా ,తడికలపూడి ,జులై 20పాతూరు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రసన్న కుటుంబానికి తడికలపూడి మానవశాఖ రు. 5000 ఆర్థిక సాయం అందజేత అగ్ని ప్రమాదం జరిగిన విషయం సుభాష్ - మధు కె.కోట అప్‌డేట్స్ మరియు దినపత్రికల ద్వారా తెలుసుకున్న తడికలపూడి మానవత సభ్యులు వెంటనే స్పందించారు. సోమవారం ఉదయం మానవత సభ్యులు ప్రసన్న ఇంటికి విచ్చేసి రు. 5000 వేలు ఆర్థిక సాయం.. 5 దుప్పట్లు అందజేసి ధైర్యం చెప్పారు

**కార్యక్రమంలో**

1) మానవత తడికలపూడి శాఖ అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్ 2) జిల్లా కార్యవర్గ సభ్యులు నెక్కలపూడి సురేష్ 3) మానవత తడికలపూడి శాఖ ఛైర్మన్ కరుటూరి గంగాధర ప్రసాద్ 4) మానవత సెక్రటరీ వాడపల్లి శివ 5) మానవత ఆత్మీయ కమిటీ వైస్ ఛైర్మన్ మెరుగు సుందరరావు 6) డైరెక్టర్ సత్యనారాయణ 7) కోలా శ్రీనివాసరావు 8) పెరవలి శ్రీను 9) మలకలపల్లి రాఘవయ్య 10) కామవరపుకోట మానవత నుంచి సాయిన కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జిల్లా యాదవ సమాజం అండ..!



శ్రీకాకుళం జిల్లా పలాస 20పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ గ్రామంలో ఇటీవల దురదృష్టవశాత్తు మరణించిన దుబ్బ దానయ్య గారి కుటుంబాన్ని ఈరోజు జిల్లా యాదవ కుల



సభ్యులతో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతకముందే ఆ కుటుంబాన్ని కలిసి తమ వంతు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన విధంగా, బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి కష్టకాలంలో అండగా నిలవాలనే సంకల్పంతో నా ఆధ్వర్యంలో జిల్లా యాదవ సమాజం తరపున రూ.1,25,000/- (ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) నగదు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సహాయానికి తమ వంతు సహకారం అందించిన జిల్లా యాదవ సమాజ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి తోడుగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత.దుబ్బ దానయ్య గారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వారికి అవసరమైన సహకారం అందే వరకు మా మద్దతు నిరంతరం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ కుల పెద్దలు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి



కౌతాళం, (ప్రతినిధి జూలై 20) కౌతాళం మండలంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ కౌతాళం వాసులు సోమవారం సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌతాళం మండలానికి చెందిన అనేక మంది బీసీ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. స్థానికంగా బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులు వసతి, రవాణా సమస్యలతో పాటు అదనపు ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని వివరించారు.మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి విద్యాభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన సబ్ కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి ఈ ప్రతిపాదనను తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో కౌతాళం మండలానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల భూ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

## కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం ముందు జేపీసీ ఆధ్వర్యంలో ధర్నా



కళ్యాణదుర్గం గోవిందు జులై 20ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేరి పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం చేరుకొన్నారు.జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప అధ్యక్షతన ధర్నా జరిగింది.ఈ సందర్భంగా సాకే హరి, చెలిమప్ప మాట్లాడుతూ.దళిత గిరిజనులకు సంబంధించి వ్యవసాయ భూములు,ఇళ్లస్థలాలు,స్మశాన వాటిక సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే






పరిష్కరించకపోతే తాహసిల్దార్,ఆర్డీవో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి భూ సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ ఎస్టీలు కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.దళితుల భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని వారి మీద దాడులు చేసే పరిస్థితి గ్రామాల్లో ఉందన్నారు.చస్తే పూడ్చుకోవడానికి స్మశాన వాటికలు లేని గ్రామాలు ఉన్నాయంటే భారత దేశ అభివృద్ధి ఏ పార్టీతో అర్థం చేసుకోవచ్చన్నారు. కుల వివక్షత నానాటికి పెరిగిపోతూ దళితుల పట్ల అసభ్యకర పదజాలంతో దూషిస్తూ దాడులు జరిగితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని దళితులపైన కౌంటర్ కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలపై రాజకీయ నాయకులు అధికారులు వ్యవహార తీరు ఒకేలా ఉందన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేద్దాం పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ధర్నాకు మద్దతుగా వివిధ సంఘాల నాయకులు అచ్యుత్ సిపిఎం తాలూకా కార్యదర్శి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పే నాయక్ ఎరుకల సంఘం తాలూకా అధ్యక్షులు సుబ్బరాయుడు ప్రసంగించారు. ధర్నాలు రాయదుర్గం జేఏసీ తాలూకా అధ్యక్షులు రాయంపల్లి కృష్ణప్ప కళ్యాణ్ దుర్గం మండలం జేఏసీ అధ్యక్షులు మల్లేపల్లి మధు,కంబదూరు మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్, కుందుర్పి మండల అధ్యక్షులు మారుతి,బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు వన్నూరు స్వామి, సెట్టూరు మండల అధ్యక్షులు వెంకటేశులు జేఏసీ నాయకులు కంబదూరు బాలు,బ్యాంకు నారాయణ, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బీసీ కళాశాల గ్రౌండ్ ఈ స్థలము కర్నూల్ క్రైస్తవ బాప్టిస్ట్ సంఘములకు సంబంధించిన స్థలము




కర్నూలు, శివసూర్య, జూలై 20:కర్నూలు బాప్టిస్ట్ క్రైస్తవ సంఘాల ఆస్తులలో భాగమైన కర్నూలు ఎస్టీ బీసీ కళాశాల గ్రౌండ్ ఈ స్థలము కర్నూల్ క్రైస్తవ బాప్టిస్ట్ సంఘములకు సంబంధించిన స్థలమును కల్వరి టెంపుల్ సతీష్ కబ్జా చేయడానికి ఎస్టిబిష్ కళాశాలలో జెసిబి లు పనిముట్లతో కలవరి టెంపుల్ కట్టుటకు పూనుకున్నాడు దీనికి కర్నూలు క్రైస్తవ బాప్టిస్ట్ సంఘములు సభ్యులందరూ నాయకులు ఖండిస్తున్నారు ఈ కార్యక్రమంలో కర్నూల్ పొలం బాప్టిస్ట్ సమాజం చైర్మన్ రేవరెండ్ పాస్టర్ జై కాంత్ గారు , మిలీనియం బాప్టిస్ట్ సంఘం ప్రెసిడెంట్ పాస్టర్ రెవరెండ్ కేజే విజయ్ కుమార్ , కర్నూల్ క్రైస్తవ నాయకులు పాస్టర్ జిట్టి ప్రభుదాసు, కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనంతరత్నం గారు వివిధ క్రైస్తవుల నాయకులు సభ్యులు సంఘస్తులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలి

## ఈ జీవోతో దస్తావేజులేఖరులు జీవనోపాధి కోల్పోతున్నారు.

### జీవోను తక్షణమే నిలిపివేయాలి



ఎమ్మిగనూరు,శివసూర్య, జూలై 20: స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ కార్యకలాపాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని జీవో నెంబర్ 396 ను విడుదల చేసింది. ఈ జీవో అమలు అయితే ప్రజల ఆస్తుల కు సరైన రక్షణ ఉండదు. అంతేకాకుండా ఈ కార్యకలాపాలు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లడంతో ఇష్టారాజ్యమవుతుంది. అందువలన ఈ జీవో నెంబర్ 396 ను వెంటనే కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల అధ్యక్షుడు నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు అనగా 20-0 7 -2026 తేదీన ఉదయం 11. 00 గంటలకు ఎమ్మిగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో వెంకటేశు భీమ్ రెడ్డి, సత్యన్నా, ప్రసాద్, చిన్న బాబు, తిమ్మన్నా, సోమేశ్ యాదవ్, సత్యరెడ్డి, అజాద్, మల్లి, చంద్ పీరా, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి
## సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
## పెంజర్ల లో సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ జగన్



కొత్తూర్ జులై 20)కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి రూ.ఏడు లక్షలతో గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్ పనులను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కటికే మైబూజి, గ్రామస్తులు డీలర్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి అర్జున్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఆకనపల్లి సహదేవ్,డి బుచ్చయ్య,కే పెంటాజి, గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్ళ ల్లోకి వెళ్ళడానికి దారి ఇవ్వరా??
## వక్స్ బోర్డ్ పేరుతో దళితుల ఇళ్లల్లోకి వెళ్లకుండా కంచె



॰ 20 కొందుర్గ్..కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామంలో దళితుల ఇళ్ళ ముందు నుండి వక్స్ బోర్డ్ పేరుతో కంచె (పెన్సింగ్ ) వేయడం జరిగిందని, ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు బయట నుంచి ఇంట్లో కి వెళ్ళడానికి కూడా జాగ లేకుండా ఒక కంచె ఏర్పాటు చేశారని బాధితులు గోపి నర్సింలు, గోపి బాను చందర్, పి, మల్లేష్,ఎం వెంకటేష్,లతో కలిసి నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు ను కలిసి సమస్య వివరించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎంకనోళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న ఎల్కిచర్ల గ్రామంలో ఒక ఆరు కుటుంబాల ఇళ్ళ ముందు గ్రామస్థులు లతో కలిసి కొందరు వ్యక్తులు వక్స్ బోర్డ్ పేరుతో కంచె వేయడం జరిగిందని ఇళ్ళ ముందు దారి లేకుండా ఇంట్లో కి వెళ్లడం కానీ బయటకి వెళ్లడం కానీ కష్టం గా మారింది బైకు లు పెట్టుకొనుటకు, పిల్లలను స్కూల్ కి పంపాలన్న ఎలాంటి వాహనాలు రావడం లేదని బాధితులు వాపోయారని తెలిపారు దీని పై పై అధికారులకి పిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని ఈ రోజు బాధితులతో కలిసి హైదరాబాద్ లో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబుని కలిసి సమస్య వివరించడం జరిగింది అని పేర్కొన్నారు

## ప్రజలకు మెరుగైన
## వైద్య సేవలు అందించేందుకే బస్తీ దావకానలు

మహిళా భవనాలకు నిధులు అందిస్తా యూరియా కొరత కేంద్ర ప్రభుత్వానిదే

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 20సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో 20 లక్షల రూపాయలతో సోమవారం రోజున నూతన బస్తీ దవాఖాన నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ని స్థానిక వార్డు కౌన్సిలర్ ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పల్లె దవఖానలు, బస్తీ దవాఖానలకు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన చికిత్సలు అందిస్తూ ముందుకు పోతున్నారని అందులో భాగంగానే ఏడవ



వార్డులో 20 లక్షల రూపాయలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.దవాఖాన కు కావలసిన బోర్వెల్, ప్రహరీ నిర్మాణం తోపాటు ఇతర సౌకర్యాలను కల్పించేందుకు మరో ఐదు లక్షల రూపాయలు మంజూరు కి కృషి చేస్తానని అన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలో సుగ్లంపల్లి, పూసాల, సుల్తానాబాద్ లలో మహిళా భవనాలకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మహిళలందరికీ 10 గుంటల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు అందిస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను సృష్టిస్తుందని గతంలో ప్రధానిగా ఉన్న నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ఎలాంటి కొరత లేకుండా యూరియాను అందించారని వివరించారు. ప్రస్తుతం ఎల్ – నోవా ప్రభావం ఉందని రైతులందరూ వరికి బదులుగా ఆరుతరి పంటలు వేసుకోవాలని ప్రస్తుతం నీటిమట్టం ఉన్న మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. యూరియాకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడి దిగుబడులను పెంచుకునే విధంగా రైతులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత స్థానిక కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, బాకం సాయి, తరికొండ ప్రభాకర్, గాదాసి మంజుల రవి, అబ్బయ్య గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనాయక్ దామోదర్ రావు, సంతోష్ రావు, వైద్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన
## మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : జులై 20 : కామేపల్లి మండలంలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హల్ నందు కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి కోటేశ్వరరావు – ఉమారాణి ల కుమార్తె , కుమారుడు ల ఓనిలా అలంకరణ వేడుక , పంచకట్టు వేడుకకు వైరా మాజీ ఎమ్మెల్యే శ్రీ లావుడియా రాములు నాయక్ హాజరై చిన్నారులు సంధ్యారాణి , పార్థు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ , మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీను , మాజీ ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్య నాయక్ , మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న , మాజీ మార్కెట్ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ , నాయకులు మండేపూడి సత్యనారాయణ , చెరుకూరి రమేష్ , చెరుకూరి నర్సయ్య , భూక్య రాంకిషోర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో ప్రజావాణి
## కార్యక్రమం లో పాల్గొంటున్న కిందిస్థాయి ఉద్యోగులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : జూలై 20 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం కోసం నిర్ణయాధికారులు తీసుకునే అధికారం లేని కిందిస్థాయి అధికారులను, సిబ్బందిని ప్రజావాణికి ఎట్టి పరిస్థితుల్లో పంపవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ సింగరేణి మండల అధికార యంత్రాంగం పెడచెవిన పెడుతుంది. ప్రతి సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉండగా ఇక్కడ మాత్రం కొంతమంది మాత్రమే పాల్గొంటున్నారు. మండల స్థాయి ఉన్నతాధికారులకు సమస్యలు విన్నవిస్తే పరిష్కారమవుతాయనే నమ్మకంతో మండలంలోని మారుమూల దూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాల్సింది ఉండగా కిందిస్థాయి సిబ్బందిని ప్రజావాణికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ప్రజా పాలన ప్రాధాన్యత ప్రజల్లో సన్నగిల్లుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యత గల అధికారులను ప్రజావాణిలో అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## పరిశీలించిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి



నారాయణపేట జూలై 20 నారాయణపేట జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న 7వ, 11వ, 18వ, 19వ వార్డులలో ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ హెల్ప్ సెంటర్లను మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు యస్. రాజేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. హెల్ప్ సెంటర్లలో ప్రజలకు అందు తున్న సేవలు, దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఉచితంగా సేవలు నిర్వహి స్తున్న వారినీ అభినందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ప్రక్రియలో హెల్ప్ సెంటర్లకు వచ్చే ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సేవలు అందేలా ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ తమ వివరా లను సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు
## అండగా ఉంటాం ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 20:నారాయణపేట జూలై 20 : విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సంక్షేమా నికి తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబా లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట జిల్లా డీఏ ఆర్కు చెందిన దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. బాల నర్సింహులు (ూా=ఎజ-347) సతీమణి కె. భారతమ్మకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరై న రూ.5 లక్షల చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం నిరంత రం సేవలందిస్తున్నారని, అలాంటి పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత బాధ్యతగా భావిస్తోందన్నారు. సేవలో ఉన్నప్పుడు లేదా అనుకోని పరిస్థితుల్లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబా లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు, ఆర్థిక సహాయా న్ని సకాలంలో అందేలా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.మరణించిన పోలీసు కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీసు శాఖ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, అవసరమైన సంక్షేమ ప్రయోజనాలనుత్వరితగతిన అందించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భం గా దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. బాల నర్సిం హులు సేవలను ఎస్పీ స్మరించుకుని, వారి కుటుం బ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంత రం కె. భారతమ్మ చెక్కును స్వీకరించి, ప్రభుత్వం, పోలీసు శాఖకు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ విజయ్ భాస్కర్,డీపీ ఓ సూపర్డెంట్ శ్యాంసుందర్ రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యం.జి.యం ను సందర్శించిన వరంగల్ సిపి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై20:వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ సోమవారం వరంగల్ యం.జి.యం హాస్పటల్ ను సందర్శించారు. సోమవారం రోజున ఉదయం యం.జి. యంకు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ అవుట్ పోస్ట్ సందర్శించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఇక్కడికి వచ్చే మెడికో లీగల్ కేసులకు సంబంధించి ఏవిధమైన చర్యలు చేపడుతున్నారు. వీటికి సంబందించి వివరాలను నమోదు చేసే రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువతకు చికిత్స అందిస్తున్న డి అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను సాధరణ స్థితికి తీసుకవచ్చేందు.. వైద్యులు అందిస్తున్న చికిత్స విధానాన్ని వైద్యులు పోలీస్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా యం.జి.యం పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ హాస్పటల్ కు సంబందించి ప్రధాన మార్గంతో పాటు, వాహన పార్కింగ్ ప్రదేశాలు,ముఖ్యమైన స్థలాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై సంబందించిన అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు, యం.జి.యం లో పార్కింగ్ ఏర్పాట్లు, హాస్పిటల్ సంబంధించి ప్రధాన మార్గం నుండి హాస్పటల్ కు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హాస్పటల్ ప్రధాన ద్వారంలో ఆటోలను నిలపకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిపి ట్రాఫిక్ అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,యం.జి.యం సూపరింటెండెంట్ రాంకుమార్ రెడ్డి, ఆర్.యం. ఓ, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సదయ్య, సత్యనారాయణ,ప్రశాంత్ రెడ్డి ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, రాఘవేందర్ తో పాటు ఆర్.ఎస్.ఐలు పూర్ణ చందర్ రెడ్డి, మనోజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీ విజేత పీవీ
## సింధూకు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు

థ్యాంక్స్ అక్క అంటూ రిప్లయ్ ఇచ్చిన వీవీ సింధూ

హైదరాబాద్ :జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్లో సరికొత్త చరిత్ర సృష్టించి, ఈ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన స్టార్ అథ్లెట్ పీవీ సింధును తెలంగాణ రక్షణ సేన (ు=ూ) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత లింక్డ్ ఇన్ లో అభినందించిన సంగతి తెలిసిందే. ఐతే కవిత పోస్ట్ కు పీవీ సింధూ రిప్లయ్ ఇచ్చారు. దాదాపు రెండేళ్లుగా ఎంతో కష్టమైన సమయాన్ని ఎదుర్కొన్నానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. వీపీ సింధూను ప్రశంసిస్తూనే ఆమె గత రెండేళ్లలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సంగతిని కవిత ప్రస్తావించారు. ఆ సమయంలో మద్దతుగా ఉండాల్సిన చాలా మంది ఆమె కెరీర్ పైనే అనుమానాలు వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ విధంగా మద్దతు తెలిపామన్నదే ముఖ్యమని...అలాంటి సమయంలో వారికి అండగా నిలబడటమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని అన్నారు. ఎన్నో విమర్శలు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ అచంచలమైన ఆత్మవిశ్వాసంతో పీవీ సింధూ మళ్లీ అగ్రస్థానానికి చేరుకోవడం గర్వకారణమని కవిత అన్నారు. కవిత తనకు తెలిపిన మద్దతుపై పీవీ సింధూ ఆనందం వ్యక్తం చేశారు. తాను గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడైనా విజయాల పరంపరంలో ఉన్నప్పుడైనా తనకు ధైర్యం చెబుతూ ప్రోత్సహించే వ్యక్తుల్లో కవితక్క ఒకరు అంటూ పీవీ సింధు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం.

- రుద్రాభిషేకం, జలాభిషేకం, హోమాలతో ఆధ్యాత్మిక కార్యక్రమం.
- వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- తాండూరు గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు.



/ తాండూరు:వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోమవారం తాండూరు గంజ్ ఆవరణలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ తాండూరు వారి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, జలాభిషేకం, పంచసూక్త పఠనం, హోమ సహిత వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమం, సమృద్ధిగా వర్షాలు కురవడం, పంటలు ఆశించిన స్థాయిలో పండడం కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. రైతులు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.వరుణ యాగంలో వ్యాపారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కట్కం వీరేందర్, సొసైటీ మాజీ డైరెక్టర్ మల్లేశం, అసోసియేషన్ సభ్యులు, గంజ్ వ్యాపారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కాన్సెప్ట్ లో ఎన్నికల కోలాహలం..!

- ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు- హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ఎలక్షన్స్
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు- విజేతలను అభినందించిన డైరెక్టర్ సతీశ్, ప్రిన్సిపాల్ ప్రశాంత్.




తాండూరు,తాండూరు పట్టణంలో కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లోఎన్నికల కోలాహలం నెలకొంది.ఆదివారం పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ఎలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎన్నికల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. ఎన్నికల కోసం విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు కార్డుతో బారులు తీరారు. ప్రత్యేక బ్యాలెట్ బాక్సులలో ఓటు వేసిన పత్రాలను సమర్పించారు. ఉదయం నుంచి పాఠశాలలో ఎన్నికలుప్రశాంతంగా జరిగాయి. స్కూల్ మొత్తం అసెంబ్లీ ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. ఈ ఎన్నికల్లో పాఠశాలకు చెందిన నాలుగో తరగతి నుంచి ప్రస్తుత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికల్లో పాఠశాల డైరెక్టర్ సతీష్, ప్రిన్సిపల్ ప్రశాంత్ ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన విజేతలను పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్టూ డెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిజమైన ప్రజాస్వామ్య ఎన్ని కల విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేసేందుకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావనను పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఓటు హక్కును వినియోగించడం ద్వారా ఎన్నికల ప్రాముఖ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.అనంతరం విద్యార్థులు పలువురు మాట్లాడుతూ ... ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నామన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంత విలువైందో తెలుసుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంతో మాలోపల ఆత్మవిశ్వాసం తో పాటు క్రమశిక్షణను పెంపొందించుకున్నాము అని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




ఖమ్మంఖమ్మం జూలై 20,2026:--స్థానిక గ్రైన్ మార్కెట్ ప్రజాసంఘాల భవనం నుండి కేంద్రంలో 2014 సంవత్సరం అధికారాలకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ఈటి జేఈఈ ప్రశ్నాపత్రాల 12సార్లు లీకేజీ అయింది దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థ రకంగా మారింది 25 లక్షల మంది ఈ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన్నారు ఈ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యులను విచారణ చేయకుండా వారితో కుమ్మక్కై జాప్యం చేస్తున్నారు. లికేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యులు వహిస్తూ రాజీనామా చేయాలని పౌర హక్కుల నేత వాంగు చెంగు అమర నిరాహార దీక్ష 20 రోజులుగా చేస్తున్న అక్రమ అరెస్టు చేసినందుకు ఖండిస్తూ రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడంజరిగింది . ఈ కార్యక్రమానికి సి.పి.ఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులువై విక్రమ్ ఎర్ర శ్రీనివాసరావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు బండారు వీరబాబు ఎస్కే సైదులు ఎస్కే ఇమామ్ పి జార్జి ఎస్.కె మస్తాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వేసవిలో చెరకు రసం తాగితే డీహైడ్రేషన్, ఎండ దెబ్బ రాకుండా ఆపవచ్చా..?



వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు.

### హైడ్రేషన్ జరుగుతుందా..

హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11-17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.

### అధికంగా చక్కెర..

ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.

### ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..

అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్‌కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నిమ్మరసం, ఉప్పు కలిపిన నీరు వంటి సులభమైన పానీయాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# 60 రోజుల పాటు జంక్ ఫుడ్‌ను మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!



జంక్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మందికి తెలుసు. అయితే దాన్ని పూర్తిగా 60 రోజుల పాటు మానేస్తే శరీరంలో కనిపించని లోతైన మార్పులు జరుగుతాయి. ప్రాసెస్ చేసిన స్నాక్స్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను ఆపేసినప్పుడు శరీరం దెబ్బతిన్న వ్యవస్థలను మళ్లీ సరిచేసుకోవడం ప్రారంభిస్తుంది. తాజా పరిశోధనలు తెలిపిన ప్రకారం కొద్ది రోజులపాటు జంక్ ఫుడ్‌కు విరామం వల్ల ఆకలి నియంత్రణ, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం, మెటబాలిజం మెరుగుపడటానికి దోహదం చేస్తుందని వెల్లడైంది. మొదట కొన్ని వారాలు శుద్ధి దశలా ఉండగా, తర్వాత శక్తి స్థిరంగా మారుతుంది. 60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేస్తే శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయో వైద్యులు వివరిస్తున్నారు.

### అతిగా తినడం తగ్గుతుంది..

60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేయడం వల్ల ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. జంక్ ఫుడ్ వల్ల ఆకలి నియంత్రణ దెబ్బతింటుంది. దీనివల్ల ఎక్కువగా తినే అలవాటు ఏర్పడుతుంది. అయితే 60 రోజుల పాటు దాన్ని మానేస్తే లెప్టిన్, ఘ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు సరిగా పనిచేయడం ప్రారంభిస్తాయి. దాంతో తృప్తి భావం సరిగ్గా తెలుస్తుంది. అలాగే కాలరీలు సహజంగా తగ్గుతాయి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గిస్తే రోజువారీ క్యాలరీలు కూడా ఆటోమేటిక్‌గా తగ్గుతాయి. దాంతో బరువు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండడం, శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. జంక్‌ఫుడ్ మానేయడం వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యం మెరుగుపడుతుంది. జంక్ ఫుడ్ గట్‌లో బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. దాన్ని మానేస్తే గట్ లైనింగ్ మళ్లీ బలపడుతుంది, మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభంగా మారుతుంది. అంతేకాకుండా శరీర మెటబాలిజం మెరుగవుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించడం వల్ల మెటబాలిజం సరిగా పనిచేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన శక్తి సమర్థంగా ఉత్పత్తి అవుతుంది.

### మెదడు పనితీరుకు..

ఇక జంక్ ఫుడ్ మానేయడం వల్ల మెదడు పనితీరు కూడా మెరుగవుతుంది. జంక్ ఫుడ్ మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మెమొరీ, ఆకలి నియంత్రణపై ప్రభావం చూపుతుంది. 60 రోజుల తర్వాత మెదడు మళ్లీ సరిగా స్పందించడం ప్రారంభించి, ఫోకస్ పెరుగుతుంది, అనవసరమైనవి తినాలనే కోరికలు తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గుతుంది. జంక్ ఫుడ్ వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బులు, ఇతర సమస్యలకు దారి తీస్తుంది. రెండు నెలలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, చర్మం మెరుగుపడటం, ఉబ్బరం తగ్గడం, కీళ్ల నొప్పులు తగ్గడం వంటి ప్రయోజనాలు కనిపిస్తాయి. 60 రోజులు జంక్ ఫుడ్ మానేయడం కొంచెం కష్టంగా అనిపించినా, శరీరం చాలా త్వరగా ధన్యవాదాలు చెబుతుందని, బయట కనిపించే మార్పుల కంటే లోపల జరిగే మార్పులే ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనవని నిపుణులు తెలియజేస్తున్నారు.

# పచ్చి మామిడి వర్సెస్ మామిడి పండు.. ఏయే పదార్థాల తయారీకి వేటిని వాడాలి..



మామిడి సీజన్ ప్రారంభమైతే మార్కెట్లు పచ్చి మామిడిపండ్ల నుంచి పండిన తీయని మామిడిపండ్లతో నిండిపోతాయి. ప్రతి ఒక్కరు వారికి నచ్చినవి కొనుగోలు చేసి వాటి రుచిని ఆస్వాదిస్తూ ఉంటారు. ఈ రెండింటికీ ప్రత్యేకమైన రుచి ఉండడంతోపాటు వంటల్లో వీటి ఉపయోగం కూడా వేరుగా ఉంటుంది. పచ్చి మామిడి తియ్యని, పులుపు రుచిని అందిస్తే, పండిన మామిడి సహజమైన తీపి, మృదుత్వాన్ని అందిస్తుంది. అందువల్ల వీటిని ఒకే పండుగా కాకుండా, వేర్వేరు పదార్థాలుగా చూడటం ఉత్తమం. పచ్చి మామిడి ప్రధానంగా పులుపు, కరకరలాడే టెక్స్చర్‌తో ఉంటుంది. అందుకే వంటల్లో తాజాదనాన్ని తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుంది. వేసవిలో పచ్చి మామిడి ఉల్లాసాన్ని పెంచే రుచిని అందిస్తుంది. పచ్చి మామిడితో చేసే వంటల్లో ఆవకాయలు, పచ్చళ్ళు ముఖ్యమైనవి. కాయ గట్టిగా ఉండటం వల్ల మసాలాలు, నూనె కలిసిపోతాయి. పచ్చి మామిడి చట్నీలు కూడా భోజనానికి రుచిని పెంచుతాయి.

### ఆమ్ పన్నా ఆరోగ్యకరం..

సలాడ్లు, కచుంబర్‌లలో తురిమిన పచ్చి మామిడి కలిపితే రుచిలో ప్రత్యేకమైన మార్పు వస్తుంది. క్యారెట్, కీరదోసకాయ, పల్లీలు వంటి పదార్థాలతో కలిపితే కరకరలాడే, రుచికరమైన మిశ్రమంగా మారుతుంది. దాల్, కర్రీలలో కూడా పచ్చి మామిడి ఉపయోగిస్తారు. ఇది వంటకానికి తేలికపాటి పులుపును అందించి, రుచిని సమతుల్యం చేస్తుంది. కొబ్బరి ఆధారిత కర్రీల్లో ఇది తేలికపాటి తీపి-పులుపు సమతుల్యతను కలిగిస్తుంది. అలాగే వేసవిలో పచ్చి మామిడితో చేసే పానీయాల్లో ఆమ్ పన్నా ముఖ్యమైనది. ఇది శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు తక్షణ శక్తిని అందిస్తుంది. బెల్లం, మసాలాలు కలిపి తయారు చేసే ఈ పానీయం వేసవిలో ప్రత్యేకమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

### అల్పాహారంగా పనిచేసే మామిడి పండ్లు..

ఇక పండిన మామిడి తీపి, సువాసన, మృదుత్వంతో వంటల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని డెజర్ట్స్‌లోనూ, పానీయాల్లోనూ విస్తృతంగా ఉపయోగిస్తారు. శ్రీఖండ్, కలాకండ్ వంటి మిఠాయిల్లో పండిన మామిడి అద్భుతంగా సరిపోతుంది. మామిడిని క్రీమ్‌తో కలిపినా, కేకులు, మఫిన్స్‌ల్లో వాడినా ప్రత్యేకమైన రుచి ఇస్తుంది. స్మూతీలు, లస్సీలు, బౌల్స్‌లో పండిన మామిడి గట్టిగా, క్రీమీ టెక్స్చర్‌ను ఇస్తుంది. పెరుగు, పాలు లేదా కొబ్బరితో కలిపి తీసుకుంటే పోషకాహారంగా ఉంటుంది. ఇవి వేసవిలో త్వరగా తయారయ్యే అల్పాహారంగా కూడా ఉపయోగపడతాయి. పండిన మామిడితో సాల్సాలు, టాపింగ్స్ కూడా తయారు చేయవచ్చు. ఉల్లిపాయలు, కొత్తిమీర, నిమ్మరసం, మిరపకాయలతో కలిపితే తీపి-కారం సమతుల్యతతో వంటకానికి కొత్త రుచిని అందిస్తుంది. కొన్ని ప్రాంతీయ కర్రీల్లో కూడా పండిన మామిడి వాడతారు. బెంగాలీ, గోవా వంటల్లో ఇది మసాలాలతో కలిసిపోతూ తేలికపాటి తీపి రుచిని ఇస్తుంది. పచ్చి మామిడి ఉత్సాహం, పులుపు, కరకరలాడే గుణాన్ని ఇస్తే, పండిన మామిడి తీపి, మృదుత్వం, సంతృప్తిని అందిస్తుంది. వంటకానికి అవసరాన్ని బట్టి వీటిని ఎంచుకుంటే ప్రతి వంటకాన్ని ప్రత్యేకంగా మార్చుకోవచ్చు. వేసవి కాలంలో ఈ రెండు రకాల మామిళ్లతో ఎన్నో రుచికరమైన వంటకాలు సిద్ధం చేసుకోవచ్చు.

# ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్ కరదీపిక

## ప్రకృతి సేద్య పద్ధతులపై ప్రామాణిక శిక్షణా మాన్యువల్‌ను వెలువరించిన నీతి ఆయోగ్

## 22 రకాల పంటల్లో ప్రకృతి సేద్య పద్ధతులపై పూర్తి సమాచారం

## రసాయనిక-సేంద్రియ-ప్రకృతి సేద్యాల మధ్య వ్యత్యాసాలపైనా వివరణ



ప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాప్తిలోకి తేవాలన్న లక్ష్యంతో సమగ్రమైన ట్రైనింగ్ మాన్యువజీల్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ఇటీవలే వెలువరించింది. 'రైతులకు సాధికారత కల్పించటం: ప్రకృతి వ్యవసాయ శిక్షణా కిట్ -- ఉత్తమ పద్ధతుల మార్గదర్శిని' పేరుతో రూపొందించారు. ప్రకృతి సేద్య మూల సూత్రాలతో పాటు.. ముఖ్యమైన 22 రకాల పంటల సాగులో క్షేత్రస్థాయిలో ఆచరించదగిన ప్రామాణిక ప్రకృతి సేద్య పద్ధతులను పొందుపరిచారు. నీతి ఆయోగ్ వ్యవసాయం--సాంకేతిక విజ్ఞాన విభాగం ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్, కన్సల్టెంట్ పరెమల్ బనఫర్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం దీన్ని రూపొందించింది. రైతులు, విస్తరణ సిబ్బంది, విధాన నిర్ణేతలకు సుస్థిర వ్యవసాయ విస్తరణ దిశా నిర్దేశం చేయటానికి ఈ శిక్షణా మాన్యువల్, ఉత్తమ ప్రకృతి సేద్య పద్ధతులకు అక్షర రూపం ఇచ్చినట్లు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ పేర్కొన్నారు. డాక్టర్ నీలం పటేల్ ఇలా అన్నారు: 'దేశవ్యాప్తంగా రైతులు అనుసరిస్తున్న ప్రకృతి సేద్య పద్ధతులు, ఆవిష్కరణలు, సంప్రదాయ విజ్ఞానంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రకృతి సేద్య అనుభవాల ఆధారంగా ఈ శిక్షణా మాన్యువల్‌ను రూపొందించాం. దేశంలో సుస్థిర వ్యవసాయాన్ని విస్తరింపజేయటంలో ఇదొక కీలక ముందడుగు'. ప్రకృతి వ్యవసాయ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన సుభాష్ పాలేకర్ (మహారాష్ట్ర), ఎల్. నారాయణరెడ్డి (కర్ణాటక), శ్రీపాద దభోల్కర్, జి. నమ్మాళ్వార్ (తమిళనాడు), దీపక్ సచ్‌దే (మధ్యప్రదేశ్), భాస్కర్ సావే (గుజరాత్)ల సేవలను ఇందులో ప్రస్తుతించారు. దేశవ్యాప్తంగా ప్రకృతి సేద్య పథకాలు అమలవుతున్నాయని, 9.4 లక్షల హెక్టార్లలో సుమారు 10 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ఇందులో పేర్కొన్నారు.

### అధిక దిగుబడి.. అధిక నికరాదాయం!

వరిని వరుసగా 4 ఏళ్లు ప్రకృతి వ్యవసాయం (ప్ర.వ్య.)లో పండిస్తే 2023 ఖరీఫ్‌లో ఎకరానికి 33.75 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. రసాయన వ్యవసాయం (ర.వ్య.)లో 31.5 క్వింటాళ్లు వచ్చింది. ఈ రెండు ధాన్యాలను క్వింటా రూ.2,040కే విక్రయించారు. ప్ర.వ్య.లో నికరాదాయం రూ.48 వేలు రాగా, రూపాయి ఖర్చుకు 2.3 రూపాయల ఆదాయం ముచ్చింది. ర.వ్య.లో నికరాదాయం రూ.35,140 రాగా, రూపాయి ఖర్చుకు 1.2 రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ప్రధాన పంటలన్నింటిలో సాగు ఖర్చును కనీసం 5--10% తగ్గిస్తుంది. మరికొన్ని పంటల్లో, కొన్ని రాష్ట్రాల్లో 20--55% వరకు తగ్గింది. ✓ప్రకృతి వ్యవసాయం రైతులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేలల్లో సేంద్రియ కర్బనం 1947లో 2.5% ఉండేది. ఇప్పటికి 0.4%కి తగ్గింది. ప్రకృతి వ్యవసాయం దీన్ని 45% వరకు పెంచుతుంది. ✓నీరు, విద్యుత్‌లో 50--60% ఆదా అవుతుంది. ✓కర్బన ఉద్గారాలను 55--85% తగ్గిస్తుంది. ✓పశువులను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచటం రైతులకు లాభదాయకంగా ఉంటుంది. పంటల వైవిధ్యం, అంతరపంటలు, బహుళ అంచెల పంటలతో వ్యవసాయాదాయ భద్రత, పోషకాహార భద్రత పెరుగు తాయి. రసాయనిక సేద్యం ఏకపంట సాగుతో పోలిస్తే 20--40% అధిక నికర ఆదాయం వస్తుంది.

### జీవామృతం.. 48 గంటలు పులిస్తే చాలు!

జీవామృతం కోసం పేడ, మూత్రం, పప్పుల పిండి, బెల్లం, మట్టిని డ్రమ్ము నీటిలో కలిపిన తర్వాత 2--3 రోజులు పులియబెట్టి పంటలకు వాడుకోడానికి సిద్ధమైనట్లే. కలిపిన 48 గంటల్లో బ్యాక్టీరియా పూర్తిస్థాయిలో వృద్ధి చెందుతుంది. సిద్ధమైన జీవామృతాన్ని వేసవిలో 7 రోజుల వరకు, శీతాకాలంలో 8--10 రోజుల్లో వాడుకోవచ్చని నీతి ఆయోగ్ ప్రకృతి వ్యవసాయ శిక్షణ మాన్యువల్ చెబుతోంది.

### ప్రకృతి సేద్యానికి మార్గదర్శకం

రసాయనిక వ్యవసాయానికి ఒక సుస్థిరమైన ప్రత్యామ్నాయం ప్రకృతి వ్యవసాయం. ఇటు సంప్రదాయ విజ్ఞానాన్ని అటు ఆధునిక పర్యావరణ విజ్ఞానాన్ని ఇముడ్చుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రూపొందాయి. ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంలో ఎదురవుతున్న సవాళ్లకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు దీటైన సమాధానాలు ఇవ్వగలవు. తక్కువ వనరులతో, తక్కువ ఖర్చుతోనే వ్యవసాయానికి సుస్థిరత చేకూర్చటం సాధ్యమని ఈ పద్ధతులు చాటి చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా రైతులకు, విస్తరణ సిబ్బందికి ప్రకృతి సేద్య పద్ధతులపై శిక్షణ ఇవ్వటానికి ఈ మాన్యువల్ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# వేసవిలో శరీరానికి చల్లదనాన్ని, పోషకాలను అందించే అద్భుతమైన పానీయం ఇది.. ఎలా తయారు చేయాలంటే..?



వేసవి కాలం ప్రారంభమయ్యాక చల్లని పానీయాలు రోజువారీ జీవితంలో భాగమవుతాయి. మార్కెట్‌లో రెడీమేడ్ డ్రింక్స్, మిక్స్‌లు సులభంగా లభిస్తున్నప్పటికీ, సంప్రదాయ భారతీయ పానీయాలకు ప్రత్యేక స్థానం ఇప్పటికీ ఉంది. అలాంటి ప్రసిద్ధ పానీయాల్లో తండాయి ఒకటి. ఇది రుచితోపాటు శరీరాన్ని చల్లబరచే గుణాల వల్ల ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. సాధారణంగా హోలీ పండుగ సమయంలో ఎక్కువగా తయారుచేసే తండాయి, వేసవి మొత్తం తాగడానికి అనువైన పానీయం. పాలు, డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాలు, గులాబీ రేకులు, కుంకుమపువ్వు కలిపి తయారు చేసే ఈ పానీయం శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, తాగిన వెంటనే తాజాగా అనిపించేలా చేస్తుంది. ఇంట్లో తండాయి మసాలా తయారు చేసుకోవడం వల్ల మనకు కావలసిన రుచులు, తీపి స్థాయి అన్నీ మనమే నియంత్రించుకోవచ్చు.

### ఇలా చేయాలి..

ఇంట్లో తండాయి మసాలా తయారీ చాలా సులభం. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్‌తో పాటు సోంపు, గసగసాలు, యాలకులు, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు ప్రధానంగా ఉపయోగిస్తారు. వీటితోపాటు గులాబీ రేకులు, కుంకుమపువ్వు కూడా ప్రత్యేక సువాసనను ఇస్తాయి. తయారీ విధానంలో మొదట అన్ని డ్రై ఫ్రూట్స్, గింజలను శుభ్రంగా కడిగి పూర్తిగా ఆరబెట్టాలి. తేమ లేకుండా ఉండేలా చూసుకోవాలి. తరువాత యాలకులు, మిరియాలు, సోంపు, గసగసాలు మొదటగా మెత్తగా పొడి చేయాలి. తరువాత బాదం, జీడిపప్పు, పిస్తా, మెలన్ గింజలను వేసి కొద్దిగా దట్టంగా ఉండేలా గ్రైండ్ చేయాలి. ఆ తరువాత గులాబీ రేకులు, కుంకుమపువ్వు వేసి మరోసారి మిక్స్ చేయాలి. ఈ మిశ్రమం సువాసనతో కూడిన మసాలాగా తయారవుతుంది. పూర్తిగా చల్లారిన తరువాత గాలి చొరబడని సీసాలో నిల్వచేస్తే ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంటుంది.

### చల్లని పాలలో కలిపి..

ఈ మసాలాతో తండాయి తయారు చేయడం కూడా చాలా ఈజీ. చల్లని పాలలో ఒకటి లేదా రెండు టీస్పూన్లు మసాలా కలిపి, అవసరమైతే చక్కెర వేసి బాగా కలిపి సర్వ్ చేస్తే చాలు. ఇది శరీరాన్ని లోపల నుంచి చల్లబరచడంలో సహాయపడుతుంది. ఇంట్లో తయారు చేసిన తండాయి మసాలా సహజమైన రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అయితే ఇది తీపి ఎక్కువగా ఉండే పానీయం కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీకి తీవ్ర గాయాలు



ట్రెహాన్ : అమెరికా--ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయాలపాలయ్యారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ గురువారం నివేదించింది. ఇప్పటికే అమెరికా దాడిలో మొజ్తాబా తండ్రి అలీ ఖమేనీ మృతి చెందారు. అమెరికా దాడిలో మొజ్తాబాకి గాయాలయ్యాయని.. దీంతో ఆయన ప్రస్తుత నిర్ణయాధికారాన్ని రివల్యూషనరీ గార్డ్స్ యొక్క సైద్ధాంతిక సైన్యంలోని జనరల్స్‌కు అప్పగించారని పేర్లను వెల్లడించని పలువురు ఇరానియన్ అధికారులను ఉటంకిస్తూ టైమ్స్ ప్రతిక పేర్కొంది. కాగా, మొజ్తాబా ఖమేనీ తన తండ్రి తర్వాత సుప్రీం లీడర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి బహిరంగంగా కనిపంచలేదు. కేవలం ఆయన నుంచి లిఖితపూర్వక ప్రకటనలు మ్రాతమే వెలువడుతున్నట్లు కనిపిస్తోంది. దీంతో అసలు ఆయన బతికే ఉన్నారా? లేదా? అనే ఊహాగానాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక మొజ్తాబాకి గాయాలయ్యాయని ప్రకటించడంతో ఊహాగానాలు నిజమేనని తెలుస్తోంది.

## అందుకే పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు: అమిత్‌షా

నిన్న జరిగిన బెంగాల్ తొలివిడత ఎన్నికల్లో బీజేపీ భారీగా సీట్లు దక్కించుకోబోతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. పోలింగ్ జరిగిన 152 స్థానాల్లో బీజేపీ ఏకంగా 110 సీట్లను సొంతం చేసుకోబోతుందన్నారు. బెంగాల్ ప్రజలు ప్రస్తుత పాలన పట్ల విసిగిపోయారని, రాష్ట్రంలో ఖచ్చితంగా మార్పు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఓటర్లు ఎనలేని ఉత్సాహంతో, ఆవేశంతో పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారని అందుకే రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదయ్యిందన్నారు. ఇది అధికార పక్షానికి వ్యతిరేకంగా జరిగిన నిశ్శబ్ద విప్లవమని అభిప్రాయపడ్డారు. అయితే నిన్న (గురువారం) ప్రధాని మోదీ సైతం ఈ విధంగానే మాట్లాడారు. బెంగాల్‌లో జరిగిన భారీ ఓటింగ్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. మే 4 తర్వాత బెంగాల్‌లో విజయోత్సవ సభ నిర్వహిస్తామని బెంగాల్ ప్రజలకు ఝాల్‌మురీ, స్వీట్లు పంపిణీ చేస్తానని తెలిపారు. కాగా ఎన్నికల ఫలితాలు రాకముందే ఇంత భారీ స్థాయిలో సీట్లు గెలుచుకుంటామని ప్రకటించడం వెనుక బీజేపీ పక్కా వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్రంలోని మిగిలిన విడతల ఎన్నికల ప్రచారం మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. కాగా బెంగాల్ తొలివిడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఏకంగా 92.72శాతం పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. కాగా రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది.

## భారత్ కచ్చితంగా ఫిఫా వరల్డ్ కప్‌లో ఆడుతుంది.. ఆ జట్టులో తెలంగాణ స్టార్లు ఉంటారు: సీఎం రేవంత్

ఫిఫా వరల్డ్ కప్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

భవిష్యత్తులో భారత్ వరల్డ్ కప్ ఆడుతుందని ధీమా

ఆ జట్టులో తెలంగాణ ఆటగాళ్లు ఉంటారని జోస్యం

గతంలో మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్న వైనం




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత ఫుట్‌బాల్ భవిష్యత్తుపై తనకున్న దార్శనికతను పంచుకున్నారు. భవిష్యత్తులో టీమిండియా ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్స్‌లో ఆడటమే కాకుండా, ఆ టోర్నీకి ఆతిథ్యం కూడా ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అర్జెంటీనా, స్పెయిన్ మధ్య ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఫుట్‌బాల్‌ను ఎంతగానో ఇష్టపడతానని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో వరల్డ్ కప్ ఆడే భారత జట్టులో తెలంగాణ నుంచి పలువురు స్టార్లు ఉంటారని జోస్యం చెప్పారు. "ఈ మాట గుర్తుపెట్టుకోండి.. భవిష్యత్ సాకర్ స్టార్లు చాలామంది తెలంగాణ నుంచే వస్తారు" అని ఆయన అన్నారు. ఫిఫా వరల్డ్ కప్‌కు తన మద్దతు వెనుక లోతైన ఉద్దేశం, దార్శనికత ఉన్నాయని వివరించారు. గతంలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొచ్చి, తెలంగాణ పిల్లలతో కలిసి మైదానంలో పాలుపంచుకునేలా చేసిన రోజును తాను ఎంతో ఇష్టపడతానని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. చివరగా, ఫుట్‌బాల్ అభిమానులందరూ ఫైనల్ మ్యాచ్‌ను ఆస్వాదించాలని ఆయన ఆకాంక్షించారు.

## కాగ్ నివేదిక దిగ్భ్రాంతికరం

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) కొద్ది రోజుల క్రితం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలోని అంశాలు దిగ్భ్రాంతిగొలుపుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరాంతంలో రూపొందించిన ఈ నివేదికలో గత కొన్నేళ్లుగా వివిధ శాఖల్లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలను అంకెలతో సహా కాగ్ వివరించింది. ఆర్థిక అవకతవకలను, నిధుల దుర్వినియోగాన్ని కళ్లకు కట్టినట్టు వివరించిన అత్యంత కీలకమైన ఈ నివేదికకు మోడీ ప్రభుత్వం కనీస ప్రాధాన్యత ఇవ్వలేదు. ఆయనకు ఎల్లవేళలా వంత పాడే కార్పొరేట్ మీడియా సైతం అదే బాట పట్టడం, ఈ నివేదికను దాదాపుగా విస్మరించడం, అరకొర అంశాలతో సరిపెట్టడం ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిన దాదాపు 54వేల కోట్ల రూపాయలకు ఎటువంటి లెక్కలూ లేవు. ఆ మొత్తాన్ని ఎందుకోసం ఖర్చు చేశారో తెలియచేసే పత్రాలు కూడా లేవు. 'పదే పదే అడిగినా పథకాల పేర్లు తప్ప ఎటువంటి పత్రాలను అధికారులు ఇవ్వడం లేదు' అని 'అనేక ఆర్థిక లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయి' అని కాగ్ పేర్కొనడం గమనార్హం. నిధుల వినియోగంలో పారదర్శకత కోసం ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవపత్రం (యుటిలైజేషన్ సర్టిఫికెట్-యుసి) సమర్పించడం తప్పనిసరి. జనరల్ ఫైనాన్షియల్ రూల్స్ -2017లోని 238వ రూల్ ప్రకారం నిధులు ఖర్చు చేసిన 12 నెలల్లోగా దానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను ఖచ్చితంగా సమర్పించి తీరాలి. కానీ, కాగ్ పదే పదే కోరినా ప్రభుత్వ శాఖలు స్పందించకపోవడం దేనికి సంకేతమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కాగ్ నివేదిక ప్రకారం ఇలా యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించని శాఖల్లో కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ మొదటి స్థానంలో ఉంది. 18,273 కోట్ల రూపాయల మొత్తానికి ఆ శాఖ నుండి యు.సి లు రావాల్సిఉంది. ఆ తరువాత స్థానంలో ఉన్న ఉన్నత విద్యాశాఖ 14,359 కోట్ల రూపాయలకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాల్సిఉంది. ఇలా 2025 మార్చి 31 నాటికి 15 కేంద్ర ప్రభుత్వ శాఖల నుండి 33,973 సర్టిఫికెట్లు అందాల్సి ఉందని కాగ్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నిబంధనల ప్రకారం ఈ ధృవ పత్రాలను సమర్పించని సంస్థలను ఆర్థికశాఖ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి తీరాలి. ఏళ్ల తరబడి ఆ నిబంధనలు ఎందుకు అమలు కాలేదో, అలా అమలు కాకపోవడం వెనుక ఏ శక్తులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒకవైపు అందుబాటులో ఉన్న నిధులను అవ్యవస్థంగా ఖర్చు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోవైపు సంక్షేమ పథకాలకు కేటాయింపులను తగ్గించడం, రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను కూడా ఇవ్వకపోవడం వంటి చర్యలకు పాల్పడుతుండటం దుర్మార్గం. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక అవకతవకలు వెలుగులోకి రావడం మొదటిసారి కాదు. గతంలోనూ ఇటువంటి అంశాలను కాగ్ వెల్లడించింది. వాటిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ సంస్థల అవకతవకలను ఎత్తిచూపినా కేంద్రం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. పార్లమెంట్‌లో కనీస చర్చ కూడా జరగనివ్వడం లేదు. కేంద్రం అమలు చేస్తున్న ముఖ్యమైన మూడు పథకాలలో జరిగిన కోట్ల రూపాయల అవకతవకలను ఇటీవల కాగ్ బట్టబయలు చేసింది. ద్వారక ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో మొదట ప్రతి కిలోమీటర్‌కు 18.20 కోట్లుగా ఖర్చు అంచనా వేయగా, అది తరువాత 250.7 కోట్లకు పెరిగింది. సరైన ప్రాజెక్ట్ నివేదిక లేకుండానే ఇంత భారీ ఖర్చు చేయడంపై కాగ్ లేవనెత్తిన సందేహాలకు ఇంతవరకు స్పష్టమైన సమాధానం రాలేదు. గ్రామీణాభివృద్ధి పథకాలలో, ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య బీమా పథకం ఇలా చెప్పుకుంటే ఈ జాబితా కొండవీటి చాంతాడంత ఉంది. ఆయుష్మాన్ భారత్ పథకంలో 80,000 మందికి ఒకే ఫోన్ నంబర్ నమోదు చేయడాన్ని కాగ్ ఎత్తి చూపినా పాలకులలో చలనం లేదు. వేల కోట్ల రూపాయల అవకతవకలకు సంబంధించిన తాజా నివేదికకు కూడా అదే గతి పడుతుందన్న అనుమానాలు పరిశీలకుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాల్సిందే. దీనికి భిన్నంగా పాలనా వ్యవస్థలన్నింటిని తమ ఆధీనంలో ఉంచుకుని, ఏకపక్షంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుంది. ఈ ధోరణులను ప్రతిఘటించడం ప్రజాస్వామ్య వాదుల కనీస బాధ్యత!

# తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం..

టీటీడీ కొత్త విధానం పూర్తి వివరాలు

తిరుమలలో వసతి గదుల కోసం టీటీడీ కొత్త విధానం

సీఆర్వోలో రిజిస్ట్రేషన్, ఉప విచారణ కార్యాలయాల్లో కేటాయింపు

డిస్ప్లే బోర్డులు, ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు సమాచారం

గదుల కేటాయింపు, ఖాళీ చేయడంపై కఠిన నిబంధనలు

ఆన్‌లైన్‌లోనే రుసుము చెల్లింపు తప్పనిసరి



శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులు వసతి గదుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానమ్స్) స్వస్తి పలికింది. గదుల కోసం కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, సులభతరమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ఉప విచారణ కార్యాలయాల ద్వారా భక్తులకు వేగంగా గదులను కేటాయిస్తూ వారి సమయాన్ని, శ్రమను ఆదా చేస్తోంది.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా..

వసతి గది కావాలనుకునే భక్తులు ముందుగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి గదులు అందుబాటులో ఉన్నంత వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. క్యూలైన్‌లో తమ వంతు వచ్చిన తర్వాత, భక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా దాని జిరాక్స్ కాపీతో పాటు, ఫోన్ నంబర్‌ను అక్కడి కౌంటర్‌లో అందించాలి. అనంతరం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వారి వివరాలను నమోదు చేసుకుంటారు. ఈ సమయంలో భక్తులు తమకు కావాల్సిన గది కేటగిరీని ఎంచుకోవచ్చు.

ా కేటగిరీ: రూ.50, రూ.100 అద్దె గల గదులు ఉంటాయి. దీ కేటగిరీ: రూ.1000 అద్దె గల గదులు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రక్రియ పూర్తి కాగానే, రిజిస్ట్రేషన్ విజయవంతమైనట్లు నిర్ధారిస్తూ భక్తులకు ఒక అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ ఇస్తారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం టీటీడీ తాగునీరు, అల్పాహారం, మరుగుదొడ్ల వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేసింది.

గది కేటాయింపు సమాచారం

రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక, భక్తులు సీఆర్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్ ప్లే బోర్డులను గమనిస్తూ ఉండాలి. రిజిస్ట్రేషన్ క్రమ సంఖ్యల వారీగా గదులు కేటాయించబడుతున్న సమాచారం ఈ బోర్డులపై కనిపిస్తుంది. తమ రిజిస్ట్రేషన్ నంబర్ డిస్ ప్లే అయిన 15 నిమిషాల్లోపే, వారు నమోదు చేసిన ఫోన్ నంబర్‌కు గది కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలతో ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. ఒకవేళ ఎస్ఎంఎస్ రాకపోయినా, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సీఆర్వో వద్ద ఉన్న కియోస్క్ మెషీన్లలో తమ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను స్కాన్ చేయడం ద్వారా గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయం వివరాలు తెలుసుకోవచ్చు.

ఉప విచారణ కార్యాలయంలో చెల్లింపు

ఎస్ఎంఎస్ లేదా కియోస్క్ ద్వారా సమాచారం అందిన తర్వాత, భక్తులు నేరుగా తమకు గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ గది అద్దె రుసుమును తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో (ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డు) మాత్రమే చెల్లించాలి. నగదు చెల్లింపులకు అవకాశం లేదు. రుసుము చెల్లించిన వెంటనే వారికి గది తాళాలు అందజేస్తారు.


తిరుమలలోని ప్రధాన ఉప విచారణ కార్యాలయాలు

అంజనాద్రి నగర్ కాటేజస్ శేషాద్రి నగర్ కాటేజస్ శంఖుమిట్ట కాటేజస్ గరుడాద్రి నగర్ కాటేజస్ సుదర్శన, గోవర్ధన్, కల్యాణి సత్రాలు సప్తగిరి, రామ్ భగీచా, వరాహ స్వామి విశ్రాంతి గృహాలు కౌస్తుభం, పాంచజన్యం, నందకం విశ్రాంతి గృహాలు

### భక్తులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు

గది పొందడానికి భక్తుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఒంటరి వ్యక్తులకు, అవివాహితులకు గదులు కేటాయించరు. ఒకసారి గది పొందిన వ్యక్తి, తిరిగి 30 రోజుల వరకు మరో గదిని పొందలేరు. కుటుంబం నుంచి ఒక వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ క్యూలో నిలబడాలి. గదులు 24 గంటల కాలానికి మాత్రమే కేటాయిస్తారు. గడువు దాటితే 200 శాతం, 48 గంటలు దాటితే 400 శాతం అదనపు రుసుము వసూలు చేస్తారు. గదిని పొందిన భక్తుడే స్వయంగా ఖాళీ చేయాలి, లేదంటే కాషన్ డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు. తమకు కేటాయించిన గదిని ఇతరులకు ఇవ్వడం నిషిద్ధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.

# డిజిటల్ స్క్రీన్ యుగంలోనూ పుస్తకాలే విజేతలు.. ప్రింట్ చదువు ఎందుకు ప్రత్యేకం?



ప్రింట్ రూపంలోని పుస్తకాలు చదవడం గతకాలపు అవశేషంగా మారుతుందని కొందరు సూచించారు.. అంతేకాకుండా, పుస్తకాలను ఎలక్ట్రానిక్‌గా చదవడం ప్రమాణంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ అంచనాలు పూర్తిగా తప్పు కావు. కిండిల్స్, కోబోస్ బాగా ప్రాచుర్యం పొందాయి, కానీ ప్రింట్ పుస్తకాలు ఎక్కడికీ వెళ్ళడం లేదు. మీ వేలికొనలకు ఏదైనా డౌన్లోడ్ చేసుకునే ఎంపిక ఉన్నప్పటికీ, ప్రజలు ఇప్పటికీ తమ స్థానిక పుస్తకాల షాపులకు లేదా సెకండ్ హ్యాండ్ దుకాణాలకు వెళ్లి ఒక ముద్రిత నవలను కొనుగోలు చేయడాన్ని ఎంచుకుంటున్నారు. తార్కికంగా, సులభమైన ఎంపికను ఎంచుకోవడం అర్థవంతంగా ఉంటుంది, కాబట్టి గతం వాతావరణంతో కూడిన పేజీల వైపు మనం ఇప్పటికీ ఎందుకు ఆకర్షితులవుతున్నాం?

### మెదళ్లను వెలిగించగలవా?

మీ మెదడు ప్రింట్ పుస్తకాలను స్క్రీన్ల కంటే ఎందుకు ఎక్కువగా ఇష్టపడుతుంది? భౌతిక పుస్తకాలు నిజంగా స్క్రీన్ల కంటే మెదడును ఎక్కువగా నిమగ్నం చేస్తాయా? మనం చదివే పుస్తకాల కంటే మన స్క్రీన్లు చాలా ప్రకాశవంతంగా ఉంటాయి. ఒక బటన్ క్లిక్ చేస్తే అవి మనకు రంగులు, వీడియోలను చూపించగలవు. కానీ అవి మన మెదళ్లను కూడా వెలిగించగలవా?

### ఈ రీడర్‌ను మెదడు పరిగణించదు!

లైట్లు మసకబెట్టి, కొత్త మిస్టరీ నవల మొదటి అధ్యాయాన్ని ప్రారంభిం చడం వలన మీ ఆసక్తి మాత్రమే తీరదు. ఇది మీ మెదడును మాన్హట్టన్ స్కైలైన్ లాగా వెలిగిస్తుంది. మన మెదళ్లు స్పర్శకు, భౌతికంగా ఉనికిలో ఉన్న, మన స్థల జ్ఞాపక శక్తిని నిమగ్నం చేసే వస్తువులకు ఆకర్షితులవుతాయి. కాగితాన్ని అనుభూతి చెందడం, పేజీని తిప్పడం, మనం చదువుతున్న పదాల గురించి ఆలోచించడం మధ్య ఉన్న ఆ సంబంధం చాలా ముఖ్యమైనది. వాటిని స్క్రీన్‌పై చదివినప్పుడు కంటే చాలా లోతైన జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి. మన మెదళ్ళు ఈ-రీడర్లను తాత్కాలికంగా పరిగణిస్తాయి.

### ప్రింట్ పుస్తకాలను ఇష్టపడతారా?

యువతీ యువకులు ప్రింట్ పుస్తకాల పట్ల ఆకర్షణను పంచుకుంటున్నారు. 2019లో, ఒక అధ్యయనం ప్రకారం 18-29 సంవ త్సరాల వయస్సు గల వారిలో 74% మంది ఇప్పటికీ ఈ-బుక్స్ కంటే ప్రింట్ పుస్తకాలను ఇష్టపడతారు.. పైగా చదవడానికి సంబంధించిన సాంప్రదాయ రూపాలు మన మెదడులోని చాలా ఎక్కువ ప్రాంతాలను వెలిగిస్తాయి. ఆల్డస్ హక్స్లీ రాసిన డిస్టో పియన్ నవల బ్రేవ్ న్యూ వరల్డ్ ఒక భవిష్యత్ ప్రపంచాన్ని వివ రిస్తుంది, ఇక్కడ నివాసితులు ఎల్లప్పుడూ కృత్రిమమైన ఆనందంలో, సంతోషంలో ఉంటారు. ప్రజలు ఈ ఆనంద భావన కోసమే జీవిస్తారు. దానికి ప్రతిఫలంగా, వారు గాఢమైన చింతన క్షణాలను అరుదుగా అనుభవిస్తారు. ఈ 'బ్రేవ్ న్యూ వరల్డ్'లోని ప్రజలు ఉపరితలంగా జీవితాన్ని గడుపుతున్నారు, కానీ, హక్స్‌లీ ఎప్పటికీ ఈ-బుక్స్‌ని ఖండించి ఉండేవాడు కాదు.

### ప్రపంచం కొత్తగా ఉండొచ్చు కానీ..

అవి చదవడం, విమర్శనాత్మక ప్రతిబింబానికి చెందిన ఒక రూపమే, కానీ సాంకేతిక పురోగతి గొప్పది కాదని అతను మనల్ని హెచ్చరించి ఉండవచ్చు.. పురోగతి పేరుతో మనం ఏమి వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాం అని అడిగి ఉండవచ్చు. భౌతిక పుస్తకాలు చాలా సంవత్సరాలుగా ఉనికిలో ఉన్నాయి, మట్టి పలకల నుండి ముద్రిత పేజీల వరకు పరిణామం చెందుతూ, చక్రవర్తులు, ప్రభువుల అల్మారాలలో వరుసలో ఉండేవి. ఇప్పుడు మీ స్వంత ఇంట్లో కూడా ఉన్నాయి. మన ప్రపంచం కొంత కొత్తగా ఉండవచ్చు, కానీ మనం పాతదాని విలువను మరచిపోలేదు.. మన స్క్రీన్ల కాంతి అందంగా ఉండవచ్చు, కానీ దాన్ని ఎప్పటికీ ప్రకాశించే, సక్రియం చేయబడిన మనస్సుకు చెందిన తిరుగులేని అందంతో పోల్చలేము.

# వేసవి.. అపోహలకు దూరంగా ఉందాం!

నేడు భూగోళం వేడెక్కుతోంది. వాతావరణ మార్పుల ప్రభావం మన ముంగిట నిప్పుల కొలిమిలా మారింది. గడిచిన కొన్నేళ్లుగా మార్చి నెల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటం ఆందోళనకరం. విచ్చలవిడిగా చెట్ల నరికివేత, కాంక్రీట్ భవనాల నిర్మాణం, పెరుగుతున్న వాహన కాలుష్యం వెరసి నగరాలు 'హీట్ ఐలాండ్స్'గా మారుతున్నాయి.. ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచడానికి సోషల్ మీడియా వేదికగా వస్తున్న సమాచారం ఒకవైపు ఉపయోగపడుతున్నప్పటికీ, మరోవైపు శాస్త్రీయత లేని 'అత్యవసర హెచ్చరికలు' అనవసర భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. ఈ వేసవిని సురక్షితంగా ఎదుర్కోవాలంటే మనకు కావాల్సింది భయం కాదు, బాధ్యతాయుతమైన అప్రమత్తత.




### శాస్త్రీయత లేని వాదనలు..

ప్రస్తుతం వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో కొన్ని సందేశాలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి.. వీటిని లోతుగా విశ్లేషిస్తే అందులో వాస్తవాల కంటే అతిశయోక్తులే ఎక్కువగా కనిపిస్తాయి.. ఉదాహరణకు, ఉష్ణోగ్రతలు 50లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయనే ప్రచారం అన్ని ప్రాంతాలకు వర్తించదు. రాజస్థాన్ వంటి ఎడారి ప్రాంతాల్లో లేదా కొన్ని నిర్దిష్ట పారిశ్రామిక ప్రాంతాల్లో ఇవి నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణ జనావాసాల్లో ఇంతటి తీవ్రత అరుదు. అందుకే ప్రచారాలను నమ్మొద్దు. భారత వాతావరణ శాఖ బులిటెన్‌లను మాత్రమే మనం ప్రామాణికంగా తీసు కోవాలి. అలాగే ఎండ తీవ్రతకు ఫోన్లు పేలడం లేదా వాహనాల ట్యాంకులు పేలడం వంటివి సామాన్యంగా జరగవు.. తక్కువ నాణ్యత గల బ్యాటరీల వల్ల లేదా సాంకేతిక లోపాల వల్ల ప్రమాదాలు జరగవచ్చు కానీ, కేవలం వాతావరణ వేడి వల్లే ఇవి సంభవిస్తాయనడం అపోహ మాత్రమే.. అదే విధంగా అల్ట్రావయొలెట్ (ఖఎ) కిరణాల శాతం గురించి వచ్చే అంకెలలో కూడా శాస్త్రీయత లోపించింది. ఓజోన్ పొర మనల్ని రక్షిస్తూనే ఉంది, అయితే సుదీర్ఘకాలం ఎండలో ఉండటం వల్ల చర్మ సమస్యలు రావచ్చుననేది వాస్తవం.

### వ్యక్తిగత రక్షణ కోసం..

ఇక వేసవి తీవ్రత నుంచి తప్పించుకోవడానికి కేవలం నీళ్లు తాగడం మాత్రమే సరిపోదు, ఒక క్రమ శిక్షణతో కూడిన జీవనశైలి అవసరం. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండాలంటే దాహం వేసే వరకు ఆగకుండా గంటకోసారి నీరు తాగాలి. ఓఆర్ఎస్ (ాాా), మజ్జిగ, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్ నీరు వంటివి సేవించాలి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. వేసవిలో జీర్ణక్రియ మందగిస్తుంది కాబట్టి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రోటీన్ ఎక్కువగా ఉండే మాంసాహారం, మసాలాలు, వేపుళ్లు తగ్గించడం ఉత్తమం. కాఫీ, టీ, ఆల్కహాల్ శరీరంలోని నీటిని త్వరగా బయటకు పంపి డీహైడ్రేషన్ ముప్పును పెంచుతాయి. వీటికి బదులుగా మట్టి కుండలో నీరు, పుచ్చకాయ, దోసకాయ వంటి ప్రకృతి సిద్ధమైన పండ్లను ఆశ్ర యించాలి. వ్యక్తిగత రక్షణ కోసం ప్రయాణ సమయాల్లో మార్పులు చేసుకోవడం తప్పనిసరి. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ప్రయాణాలను వీలైనంత వరకు వాయిదా వేసుకోవాలి. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు.. ఈ సమయంలో బయటకు రాకపోవడమే శ్రేయస్కరం.

### ఈ వైరస్ ప్రమాదకరం!

బయటకు వెళ్లాల్సి వస్తే లేత రంగులో ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. ఇవి గాలిని లోపలికి పంపి శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.. తల కప్పుకోవడానికి గొడుగు లేదా టోపీ, కళ్ల రక్షణకు నాణ్యమైన సన్ గ్లాసెస్ వాడటం మంచిది. ఒకవేళ వడదెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రథమ చికిత్స చేయించుకోవాలి. మనం చల్లగా ఉండటానికి ప్రయత్ని స్తున్నట్టే మనమీద ఆధారపడి ఉండే మూగ జీవాల పట్ల కూడా కారుణ్యం చూపాలి. పక్షులు, జంతువుల కోసం ఇంటి మేడ మీద లేదా బయట చిన్న పాత్రల్లో నీటిని ఉంచాలి.. అటవీ ప్రాంతాల్లో నీరు దొరకక కొన్ని జంతువులు జన ఆవాసాల్లోకి వచ్చే అవకాశం ఉంది. అటువంటి సమయంలో భయాం దోళన చెందకుండా అటవీ శాఖకు సమాచారం అందించాలి. ఇక సమాచార విస్ఫోటనం జరుగుతున్న ఈ రోజుల్లో నిజా నిజాలను నిర్ధారించుకోవడం ఒక సామాజిక బాధ్యత. ప్రభుత్వం, వాతావరణ శాఖ ఇచ్చే అధికారిక సూచనలను మాత్రమే అనుసరించాలి. భయపెట్టే సందేశాలను ఫార్వార్డ్ చేయడం కంటే, శాస్త్రీయమైన జాగ్రత్తలను పంచుకోవడం ద్వారా సమాజాన్ని రక్షించవచ్చు. ప్రకృతి వైపరీత్యం కంటే మానవ నిర్మితమైన 'అపోహల వైరస్' ఎప్పుడూ ప్రమాదకరమైనదే. మెరుగైన అవగాహనతో, అప్రమత్తమైన జీవనశైలితో ఈ వేసవిని సురక్షితంగా ఎదుర్కొందాం.


# గ్లామర్ డోస్ పెంచేసిన కృతి సనన్.. బ్లాక్ అవుట్ ఫిట్ లో మరింత హీట్ పెంచుతూ!



అసలే సమ్మర్.. సూర్య భగవానుడి భగభగ మంటలకు ప్రజలు అల్లాడిపోతుంటే .. హీరోయిన్లు కూడా ఆ వేడిని మరింత పెంచడానికి సెగలు పుట్టించేలా ఔట్ ఫిట్స్ ధరిస్తూ సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఒకరి తర్వాత ఒకరు.. ఒకరితో ఒకరు పోటీపడుతూ గ్లామర్ విందు వడ్డిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు . ఇక సోషల్ మీడియా వాడకం ఎప్పుడైతే పెరిగిపోయిందో అటు చిన్న పిల్లల్ని మొదలుకొని పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్ లేనిదే గడవని రోజులు . అలాంటి ఈ సమయంలో హీరోయిన్స్ కూడా తమ అందాలను ఎరగా వేసి క్యాష్ చేసుకుంటున్నారు అనే వార్తలు ఎప్పటికప్పుడు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలా అందాలతో మరింత హీట్ పెంచుతూ బ్లాక్ అవుట్ ఫిట్ లో సెగలు పుట్టించే ప్రయత్నం చేసింది కృతి సనన్. విభిన్నమైన ఫోజులు ఇస్తూ సెగలు పుట్టించేలా ఫోటోలకు పంచుకుంది. బ్లాక్ అవుట్ ఫిట్ లో కృతి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. లెదర్ మెటీరియల్ ను తలపించేలా బ్లాక్ డ్రెస్ ధరించిన ఈమె తన అవుట్ ఫిట్ ను మరింత అందంగా మార్చుకుంది. హుందాగా ఫోటోలకు ఫోజులిస్తూ మెస్మరైజ్ చేసింది. మరికొన్ని ఫోటోలలో రొమాంటిక్ గా ఫోజులిస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అలా మొత్తానికైతే కృతి తాజాగా షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలోకి రాకముందు పెద్ద పెద్ద కంపెనీల కమర్షియల్ యాడ్స్ లలో నటించిన ఈమె.. తొలిసారి తెలుగులో మహేష్ బాబు హీరోగా వచ్చిన 1: నేనొక్కడినే అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇక ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తన అందం , హైట్ తో అందర్నీ ఆకట్టుకున్న కృతి సనన్.. హిందీలో జాకీ ష్రాఫ్ వారసుడు టైగర్ ష్రాఫ్ తో హీరోపంతి సినిమాలో నటించి హిందీ రంగ ప్రవేశం చేసిం.ది ఇక తర్వాత ఆది పురుష్ సినిమాలో సీత పాత్ర పోషించి.. ఇటు తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించింది కృతి సనన్. హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె తాజాగా కాక్ టెయిల్ 2 సినిమాలో నటిస్తోంది. రష్మిక మందన్నతో కలిసి నటిస్తోంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తుంది ఈ చిన్నది.. మరి ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.



# టాలీవుడ్ హీరోయిన్ల రెమ్యూనరేషన్లపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది



గతంలో ఒకటి లేదా రెండు చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన కొందరు హీరోయిన్లు.. ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం వీరి హీట్ పుట్టించే ఫోటోలు, గ్లామర్ పోస్టులు తరచుగా కనిపిస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీరి కెరీర్ గ్రాఫ్ పై, అలాగే పారితోషికాలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఒకటి రెండు హిట్లు సాధించిన కొంతమంది హీరోయిన్లు, నిర్మాతలు సంప్రదించినప్పుడు ఒక్క సినిమాకు కోటి రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారట. అయితే ప్రస్తుతం మార్కెట్ పరిస్థితి మారిపోవడంతో, నిర్మాతలు అంత భారీ మొత్తాలు చెల్లించడానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో వారికి కొత్త అవకాశాలు తగ్గుతున్నాయని తెలుస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. నిజానికి ఒక హీరోయిన్ కు మార్కెట్ ఉండాలంటే వరుసగా సినిమా అవకాశాలు రావడం చాలా ముఖ్యం. కానీ ఎక్కువ పారితోషికం ఆశిస్తూ అవకాశాలను వదులుకుంటే, తర్వాత అవకాశాలు దొరకని పరిస్థితి వస్తుందని చెప్పాలి. ఈ నేపథ్యంలో కొంత మంది నిర్మాతలు తక్కువ బడ్జెట్ సినిమాలపై దృష్టి పెట్టడంతో, హీరోయిన్లకు ఇచ్చే రెమ్యునరేషన్ కూడా గణనీయంగా తగ్గించాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్స్ నుంచి వచ్చే ఆదాయం కూడా గతంతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం. థియేటర్లలో కూడా కలెక్షన్లు ఆశించినంతగా రాకపోవడంతో, నిర్మాతలు ఖర్చు తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రభావం మొదటగా హీరోయిన్ల పారితోషికాలపై పడుతుందని వినికిడి. ఇప్పటికే కొంతమంది నిర్మాతలు ఒక్కో హీరోయిన్ కు 8 నుంచి 15 లక్షల మధ్యే పారితోషికం ఇవ్వాలని భావిస్తున్నారట. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఈ నేపథ్యంలో కొత్తగా వస్తున్న హీరోయిన్ల కు అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మరాఠీ, కన్నడ వంటి ఇతర భాషల నుంచి వచ్చిన కొత్త వాళ్ళు తక్కువ పారితోషికంతో వరుసగా అవకాశాలు దక్కించుకుంటున్నారు. దీంతో వారు ఒకేసారి మూడు నుంచి నాలుగు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో, ఓ హీరో లేదా నిర్మాత అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ పారితోషికం ఇచ్చి హీరోయిన్ ను తీసుకుంటారని, కానీ అది తాత్కాలికమేనని చెప్పాలి. సందీప్‌రెడ్డి వంగని ఆకాశానికి ఎత్తేస్తున్న నిర్మాత! అలాంటి ఒకటి రెండు అవకాశాలు వచ్చినా, అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అవ్వొచ్చు. మొత్తానికి ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో ఖర్చులను నియంత్రించే దిశగా మార్పులు జరుగుతున్నాయి. ఆ మార్పుల్లో భాగంగా హీరోయిన్ల పారితోషికాలు కూడా తగ్గే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తమ డిమాండ్లను మార్చుకుంటేనే హీరోయిన్లు వరుస అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశముంది. మరేం జరుగుతుందో చూడాలి

# టాప్ లేపుతున్న 'చిరుత' పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన -చిరుత- చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న భామ నేహా శర్మ. ప్రస్తుతం ఈ -చిరుత- పిల్ల సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ప్రసిద్ధ ఫ్యాషన్ మ్యాగజైన్ -గ్రాజియా- కవర్ పేజీ కోసం శర్మా గాళ్ చేసిన ఫోటోషూట్ నెట్టింట మంటలు పుట్టిస్తోంది. బ్లాక్ థీమ్డ్ డిజైనర్ డ్రెస్సులో నేహా తన అందచందాలను ఆరబోస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తోంది. ఈ కవ్విస్తున్న తీరు చూస్తుంటే శర్మ గాళ్ గ్లామర్ డోస్ గతంలో కంటే ఇప్పుడు పీక్స్‌కు చేరుకుందని అర్థమవుతోంది. చీవ్ఖ్ఖుఎ చూశ్రీంశీ =ముః - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! చూఃజవతీఅంవఎవత్ నేహా శర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో వరుస ఫోటోషూట్లతో విపరీతంగా చెలరేగిపోతోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోటోలు, చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీ వీడియోలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. గ్రాజియా కవర్ పేజీపై ఆమె కనబరిచిన ముగ్ధమనోహర రూపం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఎంతో ఆత్మవిశ్వాసంతో, మునుపెన్నడూ లేని విధంగా తన బోల్డ్ లుక్స్‌తో కట్టిపడేస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. తాజా గ్రాజియా ఫోటోషూట్ కోసం నేహా శర్మ ఎంచుకున్న బ్లాక్ అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మేకప్ ఆర్టిస్ట్ ప్రియాంక చౌరాసియా.. హెయిర్ స్టైలిస్ట్ కింబర్లీ చు ఆమెను దేవకన్యలా తీర్చిదిద్దగా.. ఫోటోగ్రాఫర్ ఇషాన్ జాకా తన కెమెరాలో ఆ అందాలను అద్భుతంగా బంధించారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు నేహా శర్మ అసలు అదుపు తప్పింది! అంటూ క్రేజీ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. చిరుత బ్యూటీ అందం -అభినయం రెండూ ఈ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. చూశ్రీంశీ =ముః - ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఇక నేహా శర్మ కెరీర్ విషయానికి వస్తే.. 2026లో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇల్లీగల్, 36 దేస్ వంటి వెబ్ సిరీస్‌లతో తన సత్తా చాటిన నేహా.. 2026లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అలరించే వీలుందని తెలుస్తోంది. ముఖ్యంగా పంజాబీలో జస్సీ గిల్‌తో కలిసి సంజోగ్ అనే చిత్రంలో నటిస్తోంది. హిందీలో కూడా కొన్ని ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు.. ఓటీటీలో మరిన్ని క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లు చేయడానికి సిద్ధమవుతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని నేహా భావిస్తోంది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూనే.. గ్లామర్ పరంగా తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంటోంది. ఏది ఏమైనా తన గ్లామరస్ పోస్టులు, అద్భుతమైన నటనతో నేహా శర్మ 2026లో కూడా ట్రెండింగ్ సెలబ్రిటీగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# ధురంధర్ తర్వాత రామాయణ.. మరి వారణాసి



బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది.

బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఆ మూవీ రెండు భాగాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు కలెక్షన్ల పరంగా కూడా రికార్డులు సృష్టించాయి. దీంతో పెద్ద కథలను రెండు భాగాలుగా తెరకెక్కించే ట్రెండ్ మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ పౌరాణిక చిత్రం రామాయణపై పడింది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఆ మూవీ ఇప్పటికే రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ ద్వారా ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. చూశ్రీంశీ =ముః - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? చూఃజవతీఅంవఎవత్ భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్ తో ఆ చిత్రం తెరకెక్కుతున్న నేపథ్యంలో, రెండు భాగాలుగా విడుదల చేయడం సరైన నిర్ణయమని అంతా అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అదే వారణాసి సినిమా గురించి. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ కూడా ఉండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆ సినిమాను కూడా రెండు భాగాలుగా విడుదల చేస్తారా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. తెలుగు సినీ పరిశ్రమలో సీక్వెల్ ట్రెండ్ ను పాపులర్ చేసిన వ్యక్తి రాజమౌళి. ఆయన తెరకెక్కించిన బాహుబలి సినిమాను రెండు భాగాలుగా విడుదల చేసి సంచలనం సృష్టించారు.- యూనిక్ లుక్: -రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! ఆ తర్వాత నుంచి పెద్ద కథలు రెండు పార్టులుగా చెప్పే ధోరణి బలపడింది. అయితే రాజమౌళి తన ప్రతి సినిమాను రెండు భాగాలుగా తీస్తారని మాత్రం కాదు. ఉదాహరణకు ఆయన తీసిన ఆర్ఆర్ఆర్ ఒకే భాగంగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. వారణాసి సినిమాపై కూడా ఇదే ప్రశ్న ఎదురవుతుంది. ఆ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించే ఆలోచన ఉందా లేదా అనే దానిపై ఇప్పటివరకు స్పష్టత లేదు. గతంలో రాజమౌళి ఆ ప్రాజెక్ట్ ను రెండు భాగాలుగా తీసే ఆలోచన లేదని సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే కథ, విజువల్ స్కేల్ ను బట్టి ఫైనల్ గా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. మొత్తానికి, ధురంధర్ విజయంతో ప్రారంభమైన ఆ చర్చ రామాయణతో మరింత బలపడింది. ఇప్పుడు అందరి చూపు వారణాసిపై ఉంది. అది కూడా రెండు భాగాలుగా వస్తుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్నది తెలుసుకోవాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# ప్రదీప్ రంగనాథన్‌కు 50 కోట్లా



వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ హీరోను లాక్ చేయడం కోసం మార్కెట్ స్థాయిని మించి, కొంచెం ఎక్కువ పారితోషకం ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తారు. అలా అని ఆ హీరో మీద పెట్టగలిగే గరిష్ట బడ్జెట్ మొత్తాన్ని కేవలం పారితోషకం రూపంలో ఇస్తారంటే వినడానికి విడ్డూరంగా అనిపించక మానదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్‌కు ఏకంగా రూ.50 కోట్లు పారితోషకంగా ఇవ్వబోతోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇలాగే ఇప్పుడు అందరికీ కామెడీగా తోస్తోంది. ప్రదీప్ ఇప్పటికే మైత్రీ సంస్థలో 'డ్యూడ్' మూవీ చేశాడు. ఆ సినిమా వంద కోట్ల వసూళ్లు రాబట్టింది. కానీ షేర్ రూ.50 కోట్ల లోపే వచ్చింది. సినిమాకు రూ.50 కోట్ల పైగానే ఖర్చయింది. ఆ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ రూ.15 కోట్ల మేర పారితోషకం అందుకున్నాడు. చూశ్రీంశీ =ముః - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? చూఃజవతీఅంవఎవత్ అలాంటిది ఇప్పుడు దాని మీద మూడు రెట్ల పారితోషకంతో అతను మైత్రి సంస్థలో సినిమా చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్క్రీన్ ప్లే మాస్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ సీనియర్ దర్శకుడు చంద్రశేఖర్ యేలేటి.. ప్రదీప్ హీరోగా మైతీ సంస్థలో సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. తనకు తమిళంలో విపరీతమైన డిమాండ్ ఉన్నప్పటికీ.. మరోసారి తెలుగు బేనర్లో, పైగా తెలుగు దర్శకుడితో సినిమా చేయడానికి ప్రదీప్ ఒప్పుకోవడం విశేషమే. ఈ చిత్రానికి 'డ్యూడ్' కంటే ఎక్కువ పారితోషకం తీసుకుంటే ఆశ్చర్యమేమీ లేదు. మహా అయితే రూ.20-25 కోట్ల మధ్య రెమ్యూనరేషన్ తీసుకుంటాడేమో-రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! కానీ ఏకంగా రూ.50 కోట్లు అని తమిళ మీడియా జనాలు రిపోర్ట్ చేస్తుండడమే విడ్డూరం. పేరున్న తమిళ పీఆర్, క్రిటిక్ హ్యాండిల్స్ అన్నీ ప్రదీప్ రెమ్యూనరేషన్ గురించి టెంప్లేట్ ట్వీట్లు వేసేస్తున్నాయి. తమిళ హీరో కోసం తెలుగు నిర్మాతలు వెంపర్లాడుతున్నారనే ఫీలింగ్ తెప్పించడానికే ఈ పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ వాస్తవం ఏంటంటే.. తమిళంలో దర్శకులు, నిర్మాతల పనితనం తగ్గిపోవడంతో అక్కడి హీరోలు తెలుగు డైరెక్టర్లు, నిర్మాతల వైపు చూస్తున్న మాట వాస్తవం. ఇది గుర్తించకుండా పారితోషకం గురించి ఇలా ఫేక్

# గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై శ్రీలీల..

**శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం.**



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ఇప్పుడు కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాకుండా నేషనల్ లెవల్లో మెరిసిపోతోంది. 'హార్పర్స్ బజార్ ఇండియా' డిజిటల్ కవర్ స్టార్‌గా నిలిచిన ఈ బ్యూటీ, స్టార్ హీరోయిన్‌గా ఇండస్ట్రీ లో తనదైన ముద్ర వేస్తోంది. గ్లామర్ కంటే నిజాయితీతో కూడిన నటనకే తాను ప్రాధాన్యత ఇస్తానని చెబుతున్న శ్రీలీల.. మన ఊరి కథలే ప్రపంచాన్ని మెప్పిస్తాయని నమ్ముతోంది. తాజాగా ఆమె పంచుకున్న తన సినీ ప్రయాణం మరియు భవిష్యత్తు ఆలోచనలు ఇవే.. చూశ్రీంశీ =ముః - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! చూఃజవతీఅంవఎవత్ స్టార్‌డమ్ వెనుక నిశ్శబ్ద ప్రయాణం: శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం. "ఇది ఒక్కసారిగా వచ్చిన గుర్తింపు కాదు, నిశ్శబ్దంగా వేసిన అడుగులు ఇప్పుడు అందరికీ కనిపిస్తున్నాయి" అని ఆమె అంటోంది. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, పాతవి వదిలేస్తూ తనను తాను మల్చుకుంటున్నానని తెలిపింది. ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాలను మర్చిపోకుండా, సామాన్యంగా ఉండటమే తన విజయరహస్యమని ఆమె తెలిపింది.

**- డైలమాలో స్టార్ డైరెక్టర్లు..**

పుష్ప 2' నుంచి బాలీవుడ్ ఎంట్రీ వరకు: శ్రీలీల కెరీర్ ఇప్పుడు పీక్ లో ఉంది. 'పుష్ప 2' లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, తరువాత వచ్చిన 'గుంటూరు కారం'లో కీలక పాత్ర పోషించి మెప్పించింది. ఇక తాజాగా ఈ ఉగాది కి ఉస్తాద్ భగత్ సింగ్ తో అలరించింది. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ సరసన బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రాంతీయ సరిహద్దులు చెరిగిపోతున్న ఈ సమయంలో, విభిన్న పాత్రల్లో జీవించడం తనకెంతో ఇష్టమని ఆమె అంటోంది. రకరకాల లెన్స్‌ల ద్వారా ప్రపంచాన్ని చూడటం తన ప్రయాణానికి దిక్సూచిగా మారిందని వివరించింది. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! మన మూలాలే మన బలం: భారతీయ సినిమా తర్వాతి దశ గురించి శ్రీలీల ఆసక్తికరమైన విషయాలు చెప్పింది. "మన కథలు ఎంత లోకల్‌గా, మన మూలాలకు దగ్గరగా ఉంటే.. అవి అంత గ్లోబల్‌గా ప్రజలకు చేరువవుతాయి" అని ఆమె బలంగా నమ్ముతోంది. మన చిన్న పట్టణాల్లోని కథలు, మన సంస్కృతి, మన గుర్తింపును ప్రపంచ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కడా తగ్గకుండా చూపించాలని ఆమె ఆశిస్తోంది. కథలను సింప్లిఫై చేయకుండా, వాటి ఒరిజినల్ కాపాడుతూనే ప్రపంచాన్ని గెలవవచ్చని శ్రీలీల అభిప్రాయపడింది. చూశ్రీంశీ =ముః - హీరోయిన్ల రెమ్యూనరేషన్లు తగ్గుతున్నాయా కారణమేంటి వైద్య విద్యార్థి నుంచి గ్లోబల్ స్టార్ వరకు: ఒకవైపు డాక్టర్ విద్యను పూర్తి చేసి, మరోవైపు థియేటర్లను ఊపేసే హీరోయిన్ గా , ఈ రెండు భిన్నమైన పాత్రలను శ్రీలీల బ్యాలెన్స్ చేస్తున్న తీరు అద్భుతం. స్టార్‌డమ్ తలకెక్కించుకోకుండా, నిలకడగా తన లక్ష్యం వైపు దూసుకుపోతోంది. ఇక కేవలం గ్లామర్ హీరోయిన్ కాకుండా, బాధ్యతగల నటిగా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆమె తపన మెచ్చుకోదగ్గది. భవిష్యత్తులో శ్రీలీల మరిన్ని వైవిధ్యమైన కథలతో గ్లోబల్ స్టేజ్ మీద తన జెండా ఎగురవేయాలని ఆశిద్దాం..

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.